Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబర్ 03, 2024 | సంపుటి - 20 | సంచిక 12 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## ప్రజల భాగస్వామ్యంతోనే

# స్వచ్ఛ భారత్

### ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి

### స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం

### విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోడీ

**జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు.**

న్యూఢిల్లీ : ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంత మవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 2లో

## గాంధీ, శాస్త్రిలకు సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్ : గాంధీ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.



2లో

## మహాత్ముడికి ఘనంగా నివాళి

### రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళి

న్యూఢిల్లీ : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం దిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు.

## ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ

### అధికారికంగా ప్రారంభించిన వ్యూహకర్త



2లో



## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

### 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే

### నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందుపర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు.

హైదరాబాద్ : కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. 2లో

## మూసీ బాధితులకు అండగా

# బిజెపి పోరాటం

### నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది

### మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్ : హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత 2లో

## డబ్బుల కోసంమే మూసీ సుందరీకరణ

### హైడ్రాను నడిపిస్తున్నదే రాహుల్ గాంధీ

### మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్



హైదరాబాద్ : డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సీఎం రేవంత్‌రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అనికేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మిగతా 2లో

## సమంత విడాకులకు

# కెటిఆర్ కారణం

### సినిమావాళ్లకు డ్రగ్స్ అలవాటు చేసిన ఘనుడు

### మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు



హైదరాబాద్ : అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. 2లో

## కొండా సురేఖ వ్యాఖ్యలపై

# మండిపడ్డ ప్రకాశ్ రాజ్

**మా కుటుంబాన్ని వివాదంలోకి సరికాదన్న నాగార్జున**

**బాధ్యతగల పదవిలో ఉండి ఇలా మాట్లాడుతారా అన్న సబిత**

**కొండా సురేఖను కోర్టుకు ఈడుస్తామన్న మహిళా నేతలు**

**మంత్రుల నోళ్లను ఫినాయిల్‌తో కడగాలన్న కెటిఆర్**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ ఘాటుగగా స్పందించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని టార్గెట్ చేస్తూ హీరోయిన్స్ సమంత , రకుల్ ప్రీత్ సింగ్ పేర్లని ప్రస్తావించడంపై ఆయన భగ్గుమన్నారు. మిగతా 2లో

## కొండాసురేఖ వ్యాఖ్యలపై

# వేడెక్కిన రాజకీయం

**బిఆర్ఎస్ నేత కెటిఆర్ లక్ష్యంగా విమర్శల జడి**

**కెటిఆర్ తక్షణం సురేఖకు క్షమాపణలు చెప్పాలన్న జగ్గారెడ్డి**

**బతుకమ్మ పండగరోజే కెటిఆర్ కుసంస్కారం బయటపడిందన్న సీతక్క**

హైదరాబాద్ : సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖను కించ పరుస్తూ ట్రోల్ చేయడం..ఆమె కెటిఆర్ లక్ష్యంగా చేసిన విమర్శలతో ఇప్పుడు తెలంగాణ రాజకీయం వేడెక్కింది. కెటిఆర్ సినిమా వాళ్ల జీవితాల్లో నిప్పులు పోశాడని చేసిన విమర్శలకు బిఆర్ఎస్ శ్రేణులు ఘాటుగా స్పందించారు. కొండా సురేఖకకు మద్దతుగా సీతక్క, జగ్గారెడ్డిలు నిలిచారు. అయితే ఈవ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజు కూడా తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

# మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం

కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలిని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రకాశ్ రాజ్

మంత్రి సరైన సాక్ష్యాధారాలు లేకుండా హీరోయిన్ల పేర్లు ప్రస్తావించడంపై ఆయన 'ఎక్స్ ఖాతా ద్వారా అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ సిగ్గులేని రాజకీయాలు? సినిమాల్లో నటించే ఆడవాళ్ళంటే చిన్న చూపా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన షాకింగ్ కామెంట్స్, ఆమె కామెంట్స్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నాయి. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడడం బాధాకరమని ఆమె అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన సబితా ఇంద్రారెడ్డి.. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించినారా? బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమని సబిత పేర్కొన్నారు. సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి.. సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మరోవైపు బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలపై కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర అఘాయిత్యాలపై ఏనాడూ మాట్లాడని మంత్రి కొండా సురేఖ కెటిఆర్‌పై బట్టకాల్చి మీదవేయడం దారుణమని అన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సినీ తారల కుటుంబాలను అవమాన పరిచారని అన్నారు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నేత వై సతీశ్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విడాకులకు కేటీఆర్ కారణమని.. సమంత చెప్పిందా..? నాగచైతన్య చెప్పిండా నీకు..? అని కొండా సురేఖను వైఎస్సార్ సూటిగా ప్రశ్నించారు. మొన్న ఎడ్సిన ఏడ్పు ఈ చిల్లర మాటలు మాట్లాడేటప్పుడు గుర్తు రాలేదా? అని వైఎస్సార్ అడిగారు. ఒక స్త్రీ ని చూస్తే అమ్మ అని అనేలా ఉండాలి కానీ నీ అమ్మ అని అనేలా ఉండకూడదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కాదు ముందు మీ నోర్లు ప్రక్షాళన చేసుకోవాలి. నేను ఆడదాన్ని ఏడవొచ్చు, తిట్టొచ్చు, ఏదైనా చేయొచ్చు అనుకుంటే చూస్తూ ఊరుకోరు. మీడియా నన్ను మర్చిపోయింది.. వార్తల్లో ఉండాలి అని ఈ డ్రామాలు చేస్తున్నట్టుంది. మీకున్న పదవి వాడుకొని మంచి పనులు చేసి అటు మీడియాని ఇటు ప్రజలను మెప్పించుకోండి అని వైఎస్సార్ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెడబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే.. ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు టాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా.. వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి అని కేటీఆర్ సూచించారు.

# గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి

## కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్‌ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

# సమంత విడాకులకు కెటిఆర్ కారణం

ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు'అని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు.. చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ.. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే.. దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉందన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు.. కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉరికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లామని చెప్పారు. కాగా.. మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కాగా, కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. మహిళలపై గౌరవించాలని హితవుపలికారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై వేడెక్కిన రాజకీయం

సినిమాలను కించపరుస్తారా అని మండిపడ్డారు. ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో తమను వివాదంలోకి లాగడం తగదని నటుడు నాగార్జున అన్నారు. మొత్తంగా ఇప్పుడు పరస్పర విమర్శల పర్వం సాగుతోంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పుడు ట్రోలింగ్‌ను ఖండిస్తున్నట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌కు దండలు వేసిన ఆడవాళ్లను అలాగే చూస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కొత్త సంస్కృతికి తెర తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కొండా సురేఖకి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంలో ఆమె తప్పు లేదన్నారు. 'కొండా సురేఖ విషయంలో పదేళు ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్.. పెద్దరికంగా వ్యవహారం ఉండాల్సింది. బీఆర్ఎస్.. సోషల్ మీడియాని కంట్రోల్ చేయకపోవడం తప్పు. పుండు మీద కారం చల్లినట్టు కేటీఆర్ చేశారు. అసలే మంత్రి ఫైర్ బ్రాండ్.. ముట్టుకోకుంటే ఏం అనదు. తెలిసి కూడా ఎందుకు ఆమె జోలికి ఎందుకెళ్లారు. బీఆర్ఎస్‌కు కొంచం కూడా పరిజ్ఞానం లేకపోవడం బాధాకరం. ఆ పార్టీ వాళ్ళు పదేళ్లు రాజభోగాలు అనుభవించారు కదా. ఇంకో పదేళ్ల పాటు ఓపిక పట్టు కేటీఆర్.. పరిపూర్ణత చెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకో. రాజకీయ పరిపూర్ణత లేని నాయకుడిగా మిగలొద్దు. కొండా సురేఖకు క్షమాపణ చెప్పు. కేటీఆర్ తప్పు చేసి డిస్టర్బ్ చేసి.. ఆమెకు అనే అవకాశం మీరే ఇచ్చారు. ఇంట్లో ఉన్న ఆమెని రెచ్చగొట్టి.. తన్నించుకుంటున్నారు. కొండా సురేఖతో కొట్లాడుడు అంత సులభం కాదు. రాహుల్ గాంధీపైనా కేటీఆర్ నిందలు వేస్తున్నారు. ఇది సరికాదు. గాంధీ కుటుంబం గురించి ప్రజలకు బాగా తెలుసు. 52 ఏండ్లు దేశాన్ని పాలించింది రాహుల్ గాంధీ కుటుంబం. వాళ్ళ ఆస్తులు ప్రభుత్వ భవనాలే. మీరు సంపాదించింది మీ నాన్న లాగే కదా. పనికి మాలిన మాటలు మాట్లాడితే ఖబర్దార్. రాహుల్ గాంధీ పై అబండాలు వేస్తే ఊరుకోం అని జగ్గారెడ్డి అన్నారు.మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ మహిళా మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంత్రి సీతక్క కూడా మాజీ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించపరిచి కేటీఆర్ తన నైజాన్ని చాటుకున్నారన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం దురదృష్టమని వ్యాఖ్యలు చేశారు. మా నోళ్లను పినాయిల్‌తో కడగాలని మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్. పండగల పూట మహిళ పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలి' అంటూ ధ్వజమెత్తారు. పండగల పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్‌కు ఫ్యాషన్ అయిపోయిందన్నారు. రాఖీ పండగ రోజు బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకోవచ్చు అని అన్నారని.. ఇప్పుడు బతుకమ్మ పండుగ మొదటి రోజు చిట్ చాట్ పేరుతో మహిళా మంత్రుల గురించి చాలా చులకనగా గా మాట్లాడారన్నారు. అదే విషయం మీడియా ముఖంగా చెప్పి ఉంటే మహిళలే బుద్ధి చెప్పేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా మంత్రులను పదే పదే కించపరుస్తూ తన దొర దురంకారాన్ని కేటీఆర్ చాటుకుంటున్నారన్నారు. చాటుమాటుగా నాలుగు గోడల మధ్య మాట్లాడటం కాదని.. ధైర్యముంటే బహిరంగంగా మాట్లాడాలన్నారు. 'నేనెప్పుడూ వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదు.. దూషణలకు, బూతులకు బ్రాండ్ అంబాసిడరే మీరు. నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా దూషించినట్లు ఆధారాలు చూపిస్తావా? రాజకీయాల్లో మేము ఉండకూడదన్న లక్ష్యంతోనే బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా మాపై పదేపదే అభ్యంతరకర కామెంట్స్ చేయిస్తున్నారు. కనీసం సొంత సోషల్ మీడియాను కట్టడి చేయాలన్న సభ్యత కేటీఆర్‌కు లేదు. నువ్వు ఇలానే రెచ్చిపోతే రేపు మీ కుటుంబ సభ్యులు తలదించు కోవాల్సి వస్తుంది' అంటూ మంత్రి సీతక్క హెచ్చరించారు.

# డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

# ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ

న్యూఢిల్లీ :ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని బుధవారం అధికారికంగా ప్రారంభించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచీ ఆమోదం పొందిందని వెల్లడించారు. దీంతో బిహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించాం. అయితే.. ఈ పార్టీకి నాయకత్వం మాత్రం నా చేతుల్లో లేదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమించిన వారే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా బిహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా భాజపాకు మాత్రమే ఓటు వేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంప్రదాయం అంతం కావాలి. మా పార్టీ రాజవంశానికి చెందినది కాదని అన్నారు. జన్ సురాజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించినట్లు వెల్లడించారు. భాజపాతో కలిసి తమ పనిచేస్తుందంటూ కొన్ని విపక్షాలు చేస్తోన్న ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. బిహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పునకు పిలుపునిచ్చిన పీకే.. విద్యారంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు రాబోయే పదేళ్లలో రూ.5లక్షల కోట్లు అవసరమవుతాయని చెప్పారు.

# డబ్బుల కోసంమే మూసీ సుందరీకరణ

మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు.. మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా.. అని కేటీఆర్ నిలదీశారు.

### మహాత్ముడికి ఘనంగా నివాళి

అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

# హైడ్రాకు మరిన్ని అధికారాలు

## ఆర్డినెన్సు ఆమోదించిన గవర్నర్

హైదరాబాద్ : హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ హైడ్రాకు హై పవర్స్ వచ్చాయి. హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇకపై హైడ్రాకు ప్రత్యేక చట్టం కల్పించారు. మున్సిపల్ చట్టంలో 374 – బీ సెక్షన్ చేరుస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్ భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ÷ల్‌పై సంతకం చేశారు. దీన్ని రాజ్ భవన్ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వాల్టాయాలోని అధికారాలు హైడ్రాకు బదలాయించారు. కాగా మూసీ సుందరీకరణలో మరో అడుగుపడింది. డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన నదీ గర్భం (రివర్ బెడ్)లో ఉన్న ఇళ్ల కూల్చివేత మొదలైంది. స్వచ్ఛందంగా తరలివెళ్లినవారి నివాసాలను తొలగిస్తున్నారు. వీరికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల తాళాలు అప్పగించాకనే.. మూసీలో ఖాళీ చేసిన ఇళ్లను పడగొడుతున్నారు. ప్రజలు నివసిస్తున్న వాటి జోలికి వెళ్లడం లేదు. మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని నాంపల్లి, సైదాబాద్, హిమాయత్‌నగర్ మండలాల పరిధి శంకర్‌నగర్, వినాయక వీధిలో ఇళ్ల కూల్చివేత చేపట్టారు. ఈ ప్రాంతాల్లో 333 నిర్మాణాలుండగా 300 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ పెట్టారు. 83 ఇళ్లను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువగా రేకుల షెడ్లు ఉన్నాయి. ఇరుకు గల్లీల్లో ఉండడంతో పొ÷–లకెయిన్లు లేకుండా కూలీలను ఏర్పాటు చేసి నెమ్మదిగా పడగొడుతున్నారు. ఇంటి సామగ్రిని తీసుకెళ్లేందుకు నిర్వాసితులకు అవకాశం కల్పించారు. వస్తువుల తరలింపునకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచారు. నిర్వాసితులను మలక్‌పేట్‌లోని పిల్లి గుడిసెలు, ఉప్పల్‌లోని ప్రతాప సింగారంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయానికి తరలిస్తున్నారు. కాగా, శంకర్‌నగర్‌లో కొందరు నిరసన వ్యక్తం చేశారు. చిన్న డబుల్ బెడ్ రూంలలో పెద్ద కుటుంబాలు ఎలా ఉంటాయని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా పోలీసులు సముదాయించారు. మూసీతో తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చాలామంది ఖాళీ చేసేందుకు ముందుకొస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న కుటుంబాలు సంతోషంగా వెళ్తుండగా, 6 నుంచి 10 మంది ఉన్నవారు భావోద్వేగానికి గురవుతున్నారు. శనివారం నుంచి 148 మంది వెళ్లినట్లు హైదరాబాద్ ఆర్డీవో మహిపాల్ తెలిపారు. నాంపల్లి నుంచి జియాగూడలోని డబుల్ బెడ్‌రూంలకు 24 మందిని తరలించినట్లు చెప్పారు. మూసీ సుందీకరణ ప్రాజెక్టులో.. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో డ్రోన్ సర్వే ద్వారా 2,166 నిర్మాణాలను గుర్తించారు. 1,478 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ వేశారు. హైదరాబాద్ జిల్లాలో 1,595 నిర్మాణాలకు గాను 1,333కు మార్కింగ్ పెట్టారు. అధికారులు కౌన్సెలింగ్ ఇస్తూ డబుల్ బెడ్‌రూమ్‌లకు తరలించే చర్యలు తీసుకుంటున్నారు. నిర్వాసితుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మూసీ ఇబ్బందులు తీరినట్లేనని భావిస్తుండగా.. మరికొందరు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని విలపిస్తున్నారు. 30, 40 గజాల్లో ఉంటున్నవారికి, 100–150 గజాల్లో రూ.లక్షలతో ఇల్లు కట్టుకున్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్లినవారిలో కొందరు సౌకర్యాలు లేవని ఆరోపిస్తున్నారు. అప్పటికే ఆ ఇళ్లలో ఉన్నవారు సహకరించడం లేదని.. ఈ సమస్య నివారణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. మూసీ నిర్వాసితుల సమస్యలు తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం - కలెక్టర్

## గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి - గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామని అన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని, గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.

మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. అనంతరం మహాత్మ గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహాత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి

ఆదిరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇతర జిల్లా అధికా రులు, కలెక్టరేట్ సి. సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అని రంగాల్లో ముందుండాలి : డాక్టర్ కాపా మురళీకృష్ణ




**ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2) (ది క్రైమ్ న్యూస్):** సమాజంలో మహిళలం దరూ అన్ని రంగాల్లో ముందుండాలని స్వయంసేవతో ముందుకెళ్లాలని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మహిళా కోఆర్డినేటర్ గద్దె నీరజ సహకారంతో వైరా కు చెందిన దూదిపాళ్ల బేబీ కి కుట్టు మిషన్ ను డాక్టర్ మురళీకృష్ణ చేతులు మీదుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో బుధవారం అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాజకీయాల్లోసమాజ సేవలో ముందున్నారని స్వయంసేవతో వ్యాపారంగంలో కూడా సేవలందిస్తున్నారని ముందుకు వెళ్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమంలో పాల్గొనాలని తద్వారా సమాజంలో సేవలు అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బురి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు చెరుకూరు శ్రీనివాసరావు మీల్స్ అన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరావు గజ్జల కృష్ణమూర్తి దొడ్డ సుధాకర్ మిట్టపల్లి రాఘవరావు గద్దె వినయ్ సౌమ్య తేజ సాహిత్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు

## వైరా వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..




**ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2) (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజక వర్గ కేంద్రంలోని సంఘం వర్తక సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆర్యవైశ్య సంఘం వర్తక సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనమా విశ్వేశ్వరరావు,డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్,నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి),మిట్టపల్లి సత్యంబాబు,మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు,మిట్టపల్లి రాఘవరావు,నూకల ప్రసాద్, కొల్లా రాంబాబు, వదినేపల్లి చక్రవర్తి, వనమా చిన్ని, అనుమోలు భాస్కర్ రావు, కొత్తూరు వెంకటరమణ, బండారు భాస్కరరావు, గ్రంధి లక్ష్మీ నరసయ్య,నాళ్ల సాంబశివరావు,దొడ్డ సుధాకర్, గజ్జల కృష్ణమూర్తి, పెనుగొండ రామారావు,కొనతం రాజారావు,రాయల కృష్ణారావు, తాటికొండ రాము, వజినేపల్లి రవి, మరియు వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు

## క్రాంతి జూనియర్ కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుక..




**ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2) (ది క్రైమ్ న్యూస్):** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత. కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి అహింస సిద్ధాంతాన్ని నేర్పిన మహనీయుడు, గాంధీ అని భారతదేశ స్వాతంత్ర సముపార్జనకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి అని, అందుకే దేశ ప్రజలందరూ జాతిపితగా పిలుచుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా దేశ రెండవ ప్రధాని జై జవాన్ జై కిసాన్ నినాదకర్త లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని వారు చూపిన శాంతియుత మార్గం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత,అధ్యాపకులు వేణు, చైతన్య, నాగలక్ష్మి, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

## యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి: శేరి సతీష్ రెడ్డి




**కూకట్ పల్లి అక్టోబర్ 02 (ది క్రైమ్ న్యూస్):** మహాత్మా గాంధి జయంతిని పురస్కరించుకొని కేపిహెచ్బి రోడ్ నెంబర్ 1 వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మాజి అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి లు పాల్గొని మహాత్మ గాంధీ కి పూలమాల వేసి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు బానిస కావద్దని హితవు పలికారు. యువత వారి?తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితులు తీసుకురావద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, గంధం రాజు, అరవింద్ రెడ్డి, అక్బర్ మగ్గం బాయ్, పొన్నం రజిత, మారుతి, రేష్మ, సంధ్య, మనీ స్వరూప గౌడ్, విజయలక్ష్మి, శ్రీధర్ చారి, పొడుగు అప్పారావు, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, శ్రీకాంత్ గుప్తా, సోను, శంకర్, సతీష్, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పాలడుగు నుంచి రాపల్లె వరకు తారు రోడ్డు మంజూరు చేయాలి

- పాలడుగులో అంతర్గత రోడ్లన్నీ సిసి రోడ్లుగా నిర్మించాలి

- సిపిఐ(ఎం) పాలడుగు గ్రామ మహాసభలో భూక్యా వీరభద్రం డిమాండ్



**ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2) (ది క్రైమ్ న్యూస్):** పాలడుగు గ్రామ రైతులు రాపల్లె వెళ్లే రహదారిని ప్రభుత్వం వెంటనే తారు రోడ్డు మంజూరు చేసి పనులు చేపట్టాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం గ్రామ శాఖ మహాసభ సీనియర్ సభ్యులు షేక్ అబ్దుల్ రహీం అధ్యక్షతన జరిగినది. మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రైతులు, గ్రామస్తులు రోడ్డు కావాలని విజ్ఞప్తి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి పనులు చేపట్టాలని కోరారు. పాలడుగు గ్రామంలో అనేక బజారులో సీసీ రోడ్లు లేక వర్షాకాలంలో ప్రజలు అవస్థలు పడుతున్నారని, సైడ్ డ్రైనేజ్ లేక నీళ్ళు నిల్వ ఉండి అనేక రోగాల భారీన ప్రజలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం తగిన స్థాయిలో నిధులు కేటాయించి అంతర్గత రోడ్లు బాగు చేయాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల పక్షాన అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా షేక్.మజీద్ బి ఏకగ్రీవంగా ఎన్నికైనారు, మహాసభలో పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, పార్టీ సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు షేక్ మజీద్, అబ్దుల్ రహీం, ఎస్.కె మౌలాలి, ఎస్కే షహినాజ్, ఎస్కే రెహానా, బొల్లం రామయ్య, ఎస్కే హకీమ్, షేక్ జాన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంలోని దివ్యంగులకు అన్నదానం..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2) (ది క్రైమ్ న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మండలం రెబ్బవరం గ్రామస్తులు గుత్తా వీరస్వామి(లేటు), అంజమ్మ దంపతుల కుమార్తె వెంకటకృష్ణ కుమారి(లేటు) జ్ఞాపకార్థం బుధవారం బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిలువేరు రామకృష్ణ మాట్లాడుతూ వైకల్యం మనిషి శరీరానికి మాత్రమేనని, ఆలోచనకు కాదని, తెలివిగా ఆలోచించి నేటి సమాజానికి పోటీగా నిలిచే విధంగా దివ్యాంగులు ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుత్తా అంజమ్మ, బేబి, సిస్టర్ ఆల్ ఫీ, శ్యామల, రోసాలియా, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాంనగర్ లో గాంధీ జయంతి వేడుకలు







**శేరిలింగంపల్లి అక్టోబర్ 2 ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీలో కాలనీవాసులతో కలిసి స్వచ్ఛభారత్ లో పాల్గొనడం జరిగింది. తదుపరి మక్తా మహబూబ్పేట్ గాంధీ మహాత్ముని విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల సమర్పించడం జరిగింది తదుపరి బిఆర్ఎస్ నాయకురాలు కలిదిండి రోజా ఆఫీస్ లో మహాత్ముని ఫోటో కి పూలమాల సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబి షా, కలిదిండి రోజా, సుజాత , గోపరాజు శ్రీనివాస్ రావు, రఘురాం రెడ్డి, సుజిత్, విజయ్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## జాతిపితకు కార్మిక నాయకుల నివాళులు




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** ఐఎన్టియూసి కార్మిక సంఘం సభ్యులు బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఉదయం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ రామగుండం రెండవ డివిజన్ ఉపాధ్యక్షులు కొత్త. సత్యనారాయణ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేలి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, జె. దామోదర్, మార్కండేయ, దశరథం గౌడ్, సదానందం, తిరుపతి, ఆకుల రాజయ్య, సైదులు, సి హెచ్. కృష్ణ, రాజేందర్, ప్రవీణ్, రవీందర్, క్రాంతి, అనుము రాములు, మార్క్ రాజు, తిరుపతి రెడ్డి, ప్రశాంత్, నిఖిల్, రాకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తూ మన దేశానికి స్వతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని, అహింసా మార్గాన్ని ఎంచుకొని ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా దేశానికి స్వతంత్రం తేవడాని అందరు మహనీయులను కలుపుకొని బ్రిటీష్ వారిని తరిమికొట్టిన గొప్ప నాయకుడని అన్నారు. ముందు ముందు మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోయి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూత గడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, ఎరుకల రమేష్, తాడూరు శ్రీమాన్, పైడా రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అభిలాష్, గంగుల సంతోష్, కళ్యాణ్, నదీమ్, పసి, రఫీ, తీర్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా మహాత్మాగాంధీ ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### సింగరేణి జీఎం సూర్యనారాయణ




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** జాతిపిత మహాత్మా గాందీ స్ఫూర్తి తో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సింగరేణి రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్వి. సూర్యనారాయణ అన్నారు. బుధవారం డివిజన్ కార్యాలయం ఆవరణలో తోటి అధికారులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రపరిచి, స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో రెండవ దశ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు ఏరియాలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతిపిత మహాత్మా గాందీ స్ఫూర్తితో భారతదేశంలోని పౌరులందరికీ పరిశుభ్రతను సహజమైన అలవాటుగా, ఒక ప్రధాన సామాజిక విలువగా మార్చడమే కార్యక్రమం లక్ష్య ఈ ప్రచార లక్ష్యమన్నారు. స్వచ్ఛతా స్ఫూర్తిని పెంపొందించు కునేందుకు గాను విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పాఠశాలలు, ఇతర సంస్థలు స్వచ్ఛత డ్రైవ్‌లను నిర్వహించడం, చెట్ల పెంపకానికి పూనుకోవాలన్నారు. అలాగే పర్యావరణ సుస్థిరతను కాపాడేందుకు,గృహోపకరణలలో ఇందన పొదుపు, సౌరశక్తి శక్తి సామర్థ్య, ఇంధనాలను ఉపయో గించడంపై అవగాహన కల్పించి, ఇందులో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలన్నారు. అంతే కాకుండా, మన ఏరియాలో గత నెలలో గుర్తించిన ఏరియాల పరిసరాలను శుభ్రపరచడం, సుందరీకరణ, కార్యాలయాలు, గనులలో ఫైల్స్ బద్రపరచడం చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్య క్రమంలో వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, నోడల్ అధికారి %డ% అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం పర్సనెల్ %డ%అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా..మహిపాల్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, వకీల్ పల్లి గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఐటి మేనేజర్ నారాయణ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఫారెస్ట్ అధికారి నవిన్ కుమార్,జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఆర్యవైశ్యుల నివాళులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాలనీ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుధవారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయం సంఘం సభ్యులు స్థానిక గాంధీ నగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ.. భారతదేశానికి జాతిపిత మహాత్మా గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ అధికారి ఎన్. రమేష్, సంఘం పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు, పి. సత్యనారాయణ, సంకీస సతీష్ కుమార్, కోలేటి సంపత్, జి. శ్రీనివాస్, ఆర్. నవీన్ కుమార్, జి. అశోక్, సిహెచ్. రాజేందర్, ఎన్. సత్యం, వై. కృష్ణమూర్తి, కె. సాంబమూర్తి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ పాలన అని గాడ్సే పాలన చేస్తున్నారు:గులాబీ శ్రేణుల ఆరోపణ



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని టీబీజీకేఎస్ రామగుండం రెండవ డివిజన్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకున బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న భారతీయులందరినీ ఏకం చేయడంతో పాటు, శాంతియుత పోరాటానికి మద్దతు తెలిపేలా చేశారన్నారు. కోట్లాది మంది ప్రజలు ఆయన వెంట నడిచారని, భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోరకు చేపట్టిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని, అందుకే ఆయన మహాత్ముడు అయ్యారని కొనియాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడిని మరోసారి స్మరించుకుంటూ.. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ గాంధీజీ మార్గంలో పరిపాలన కొనసాగిస్తామంటూ, ఎన్నికల్లో గెలిచి నేడు గాడ్సేలా పరిపాలిస్తుందని ఆరోపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, అనిల్ రెడ్డి, మల్లేశ్వరరావు, వెంకటి, తిరుపతి, రాజిరెడ్డి, నరేష్, పోషం, కమలాకర్, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇంకెంతకాలం పర్యావరణ విధ్వంసం

ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. ఖరీఫ్ సీజనులో వ్యవసాయం సాగేందుకు వీలుగా సమతుల్య వానలు పడాల్సి ఉండగా దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. గతేడాదితో పోలిస్తే ఈ యేడు వర్షాలు అధికంగానే కురిసాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా ఎక్కడా వాననీటి నిల్వలజాడ కానరావడం లేదు. జలశక్తి అభియాన్ పేరుతో అధికారులు పర్యటనలు చేస్తున్నా ఎక్కడా వాటి ఫలితాలు కానరావడం లేదు. నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. దీనికితోడు ఇటీవల వరదలు దేశవ్యాప్తగా అతలాకుతలం చేశాయి. అయినా వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తాయి. కేళ వయనాడ్ అతలాకుతలం అయ్యింది. బీహార్ రాజధాని పాట్నా కూడా వరదనీటిలో మునిగిపోయింది. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకావం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ప్రధానంగా ఇటీవల సాయంత్రం కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ నగరవాసులు వణికి పోతున్నారు. క్యూములోనింబస్ మేఘాలతో పలు ప్రాంతాల్లో కుండపోత వాన కురిసిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కేవలం గంట పాటు కురిసిన భారీవర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడడం ఇప్పుడు పట్టణవాసులకు షరా మామూలయ్యింది. క్యుములోనింబస్ మేఘాలకు తోడు ఉపరిత ఆవర్తనం కారణంగా దేశవ్యాప్తంగా జోరు వానలు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోనే చూసుకుంటే రాయలసీమ, నెల్లూరు తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటున్నాయి. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రాను రాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణ వేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. మితిమీరిన గనుల, క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జల విపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ నేటికీ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాల గురించి చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జనజీవనం అస్తవ్యస్త మవుతోంది. లక్షలాది మందిని సహాయ శిబిరాలకు తరలించాల్సి వస్తోంది. ఇటీవల ఎపి, తెలంగాణలో బుడమేరు, మున్నేరు మునగడంతో నష్టం అపారంగా జరిగింది. కొన్ని రోజుల పాటు విజయవాడ, ఖమ్మం ప్రాంతాలు జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. లక్షలాది ఎకరాల్లో పంటలకు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు అపార నష్టం వాటిల్లింది. ఆర్థిక నగరం ముంబయి ఈ నెల రోజుల్లో మూడు తడవలు ముంపునకు గురైంది. ఉత్తరాఖండ్‌లో నదులు పొంగి పొర్లాయి. ఎగువ రాష్టాల్లో కురిసిన వానలకు గోదావరి ఉప్పొంగి మన దగ్గర ఉభయ గోదావరి జిల్లాల్లోని లంక, ఏజెన్సీ గ్రామాలు నీటి ముంపునకు గురయ్యాయి. ఈ అనుభవాలు గుణపాఠాలు కావాలి. ఎందుకు ఇలా జరిగింతో గుర్తించాలి. నదులను, కాలువలను ఆక్రమించడం ఆనవాయితీగా మారింది. వాటిని తొలగించాల్సిందే. లేకుంటే భవిష్యతం మరింత దుర్భరం కాగలదు. నదులు, కాలువలను ఆక్రమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. మూసీ రోణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విపక్ష బిఆర్ఎస్ తప్పుపట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వాటి విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలి. పర్యావరణ విధ్వంసం జరగకుండా చూడాలి. అప్పుడే వరదల నుంచి ముప్పు తప్పగలదు.

# హైకమాండ్ ముందు గులాములేనా



### మారని కాంగ్రెస్ వైఖరితో పాలనలో ఇబ్బందులు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ హైకమాండ్ తన పాత విధానాలు వదులు కోవడం లేదు. ఇంకా ఫ్యూడల్ విధానాలు కొనసాగిస్తోంది. రాష్ట్రాల సిఎంలు సామంత రాజుల్లా ఢిల్లీ చుట్టూ పరుగెత్తాల్సి వస్తోంది. నెలలో కనీసం ఓ రెండుసార్లయినా హైకమాండ్‌ను కలవాల్సిందే. పాలనలో స్వంతంగా నిర్ణయాలు తీసుకోలేని దుస్థితి ఏర్పడింది. ఏ పని చేపట్టాలన్న అనుమతి కోసం ఢిల్లీ వెళ్లాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఫోన్లు అందుబాటులో ఉన్నా నేరుగా కలవాల్సిందే. దీంతో పాలనపై సక్రమంగా దృష్టి సారించే అవకాశం రావడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైకమాండ్ హఠాత్తుగా ఢిల్లీకి పిలిపించుకుంది. ఓ వైపు కూల్చివేతల విషయంలో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సమయంలో హైకమాండ్ పిలవడంతో అందరూ ఏదో ఉందని అనుకుంటున్నారు. కానీ రేవంత్ రెడ్డిని హైకమాండ్ ఎందుకు పిలిపించిందన్న దానిపై స్పష్టత లేదు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని రేవంత్ చాలా కాలంగా విజ్ఞప్తి చేస్తున్నారు.తన చాయిస్ గా పేర్లు కూడా ప్రకటించారు. కానీ హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. పార్టీ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పీసీసీ చీఫ్ ను మాత్రం నియమించారు. రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసిన తర్వాత కూల్చివేతల అంశంపై తీవ్ర వ్యతిరేక ప్రచారం జరుగుతోంది. ఒక్క ప్రైవేటు ఆస్తిని కూల్చకపోయినా.. ప్రభుత్వ, చెరువుల భూముల్లో ఉన్న వాటినే కూలుస్తున్నా వ్యతిరేకత కనిపిస్తోంది. మొదట ఫామ్ హౌస్‌లు.. నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చినప్పుడు అందరూ అభినందించారు. కానీకబ్జాలు చేసిన కట్టి సామాన్యులకు అమ్మేసిన ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు వ్యతిరేకత వచ్చింది. ఆ కూల్చివేసిన ఇళ్లకు ప్రభుత్వ సంస్థలే అనుమతులు, రిజిస్ట్రేషన్లు చేయడమే దీనికి కారణం. ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి.. ప్రభుత్వమే కూల్చివేస్తే ఎట్లా అన్న విమర్శలు వచ్చాయి. హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో కూల్చివేతలపై జోరు తగ్గించాలని సలహా ఇచ్చేందుకు హైకమాండ్ పిలిపించిందని అంటున్నారు. రేవంత్ రెడ్డి దూకుడు పార్టీకి నష్టం చేస్తుందని సీనియర్ నేతలు ఫిర్యాదు చేశారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డికి మొదటి నుంచి హైకమాండ్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదు. సీఎం పదవి ఇచ్చినా సీనియర్లకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. చాలా అంశాల్లో నాన్చి నాన్చి నిర్ణయాలు చెబుతున్నారు. పదే పదే ఢిల్లీకి పిలిపిస్తున్నారు. ఈ పరిణామాలతో పాటు మంత్రి పదవుల భర్తీ విషయంలో రేవంత్ మాటలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. కీలక శాఖలకు మంత్రులు లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని విస్తరణకు అనుమతి ఇవ్వాలని అడిగినా ప్రయోజనం లేకపోయింది. ఈ పరిణామాలతో రేవంత్ రెడ్డి కూడా అసంతృప్తికి గురవుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుత పరిణామాలతో రేవంత్ దూకుడు ఇక తగ్గుతుందా అన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో ప్రారంభమయింది. కానీ రేవంత్ వర్గీయులు మాత్రం.. సోషల్ మీడియాలో చేసే ప్రచారానికి.. ఢిల్లీలో జరిగే దానికి చాలా తేడా ఉంటుందని అంటున్నారు. ముందు ముందు హైకమాండ్ .. రేవంత్ కు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత కల్పిస్తారని అంటున్నారు. మొత్తంగా తెలంగాణ పర్యటన తర్వాత రేవంత్ తీసుకోబోయే నిర్ణయాల్లో ఉండే మార్పును బట్టి హైకమాండ్ నుంచి ఆయనకు ఎలాంటి సందేశం వచ్చిందన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



### అనంతరం ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
### వేదాశీర్వచనం చేసిన పండితులు
### కూతుళ్లతో కలసి తిరుమల శ్రీవారి దర్శనం
### చిన్నకూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్

తిరుమల : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద కూతురు ఆధ్య, కుమారుడు అఖిరా నందన్ తరచూ మీడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో మీడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే మీడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ మీడియాను బయటకు రాకుండా టీటీడీ అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి మీడియాకు నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు... కాగా.. ప్రాయశ్చిత్త దీక్షను విరమించేందుకు నిన్న మధ్యాహ్నమే పవన్ తిరుమలకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో... సాయంత్రం 4.50 ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కళ్యాణ్ నడక మొదలుపెట్టారు. రెండు మోకాళ్లకు బెల్టులు (నీ క్యాప్) ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. ఇదిలా ఉండగా.. తిరుమల లడ్డూ అపవిత్రంపై జనసేన నేతలు ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో తిరుమలకు వచ్చిన పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు.

# వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు

### ఏలూరు కాల్ మనీ ఘటనపై హోంమంత్రి స్పదన
### అవసరమైతే క్రిమినల్ కేసులు తప్పవన్న అనిత


అమరావతి : వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## నేటినుంచే బతుకమ్మ సంబరాలు

నిజామాబాద్ : తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయమే సందడి మొదలయ్యింది. ఊరూవాడా బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమమగా నేడు ప్రారంభం అయ్యింది. దీనినే ఎంగిలిపూలబతుకమ్మ అని కూడా పలుచోట్ల పిలుస్తారు. గురువారం నుంచి 9 రోజులపాటు 9 నైవేద్యాలతో ఈ బతుకమ్మ సందడి నెలకొంటుంది. 9 రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు. కానీ చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ నాడు మాత్రం నైవేద్యాన్ని మహిళలే తయారుచేస్తారు. 1. ఎంగిలి పూల బతుకమ్మ, 2. అటుకుల బతుకమ్మ, 3. ముద్దపప్పు బతుకమ్మ, 4. నానే బియ్యం బతుకమ్మ, 5. అట్ల బతుకమ్మ, 6. అలిగిన బతుకమ్మ, 7. వేపకాయల బతుకమ్మ, 8. వెన్నముద్దల బతుకమ్మ, 9. సద్దుల బతుకమ్మ, తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు చెరువులో నిమజ్జనం చేస్తారు.

# దైవబలం మనోబలం.. నమ్మితే మనం ముందుకు పోగలం

ఓ గ్రామంలో దేవుడి మీద నమ్మకంలేని ఒక యువకుడు ఉండేవాడు. అదే గ్రామంలోని గుట్టమీద సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది. ప్రతి నెలా కృత్తికా నక్షత్రం నాడు స్వామివారికి గ్రామస్తులు ప్రత్యేక అభిషేకం చేసేవారు. ఆ రోజు కృత్తిక. ఊళ్లో వాళ్లంతా పూజ సామగ్రి తీసుకొని బయల్దేరుతున్నారు. గుడికి వెళ్తూ ఊరి పెద్ద ఆ యువకుడిని అభిషేకానికి రమ్మని పిలిచాడు. 'నేను రానంటే రాను' అని మొండికేశాడు ఆ యువకుడు. అతను మొండికేసే కొద్దీ ఊరిపెద్దలో కూడా పట్టుదల పెరిగింది. మరింత గట్టిగా గుడికి రమ్మని ఒత్తిడి చేశాడు. ఆ యువకుడు మొండికేసి.. చెట్టు ఎక్కి కూర్చున్నాడు. ఊరి జనమంతా అక్కడికి వచ్చి చేరారు. వెంటనే ఆ ఊరి పెద్ద.. ఆ యువకుడిని చెట్టు పైనుంచి కిందికి దూకమని కోరాడు. 'ఇంత ఎత్తు నుంచి దూకితే దెబ్బలు తగులుతాయి కాబట్టి.. నేను దూకను' అని మొరాయించాడు ఆ యువకుడు. అప్పటికప్పుడే ఊళ్లో యువకులు కొందరిని పురమాయించి, పెద్ద వల ఒకటి తెప్పించాడు ఊరిపెద్ద. పదిమంది వల పట్టుకోమని.. ఆ యువకుడిని దూకమన్నాడు. అతను మరో ఆలోచన లేకుండా చెట్టు పైనుంచి దూకాడు. ఏ గాయమూ కాలేదు. తర్వాత యువకుడిని పిలిచిన గ్రామపెద్ద.. 'మొదట దూకమంటే భయపడ్డావ్. వల పట్టుకోగానే దూకావు. ఆ వల లాంటిదే దైవం మీద నమ్మకం. మానవ మాత్రులమైన మనం జీవన సమరంలో ఎన్నో ఆటుపోట్లకు గురవుతుంటాం. ఎన్ని కష్టనష్టాలొచ్చినా ఆ దేవుడు మనల్ని కాపాడుతాడని నమ్మితే మనం ముందుకు పోగలం. సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలం. లేకుంటే సమస్యల దగ్గరే ఆగిపోతాం' అని వివరించాడు. 'దేవుడు ఉన్నాడన్న నమ్మకం మనకు బలాన్ని, సమస్యలను ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది' అనుకుంటూ అందరితో పాటూ గుడికి కదిలాడు.



ఆధ్యాత్మికం

### మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే

# మహిళా శక్తి కార్యక్రమం

- మహదేవ్ పూర్, కాటారం మండలాలలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం
- కాటారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు






**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మహదేవ్ పూర్ మండలకేంద్రంలోనీ కొమురం భీం సెంటర్ లోను, కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు.కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ గారు బాబు మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తాయని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, స్థానిక ఆహార ఉత్పత్తులనుప్రోత్సహించడానికి దోహదపడతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, డిపిఓ నారాయణ రావు,మహాదేవపూర్ కాటారం మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి స్మరణలో ప్రణవ్ బాబు

**స్వాతంత్రం కోసం మహాత్ముడు చేసిన సేవలు మరువలేనివి - వావిలాల ఖాదీ గ్రామద్యోగ ప్రతిష్ట సంస్థ సందర్శన - నిర్వహకులతో కలిసి రాట్నం మీద నూలువడికిన ప్రణవ్**





**జమ్మికుంట అక్టోబర్ 2 (ది క్రైమ్ న్యూస్)** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పాలకుల నుండి విముక్తికొరకు, సత్యమార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివనీ అన్నారు.అనంతరం జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల గ్రామములో గల వావిలాల ఖాదీ గ్రామద్యోగ్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనీ,కార్మికులతో కలిసి రాట్నం మీద నూలు వడికారు.ఈ సందర్భంగా నిర్వహకులు ప్రణవ్ కు స్వాగతం పలికారు.ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు.గాంధీ ద్వారా నెలకొల్పబడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభంమై,1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థాగా ఏర్పడిందనీ,తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహ రావు చైర్మన్ గా కొనసాగారు. తదనంతరం వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావ్ సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారనీ,ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారనీ తెలిపారు.ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

**తనుగుల చెరువు సందర్శన...**

ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల చెరువును ప్రణవ్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.రైతులకు సంబంధించిన విషయం కాబట్టి ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రణవ్ కోరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా రంగాన్ని గుర్తించాలి...

**జమ్మికుంట అక్టోబర్ 2 (ది క్రైమ్ న్యూస్)** దేశవ్యాప్తంగా డిజిటల్ మీడియా విస్తరించిన నేపథ్యలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మీడియా రంగాన్ని వెంటనే గుర్తించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) డిమాండ్ చేసింది. ఉత్తర ప్రదేశ్ లోని మథుర(బృందావన్)లో గల వ్రిందా ఆనందం రిసార్ట్స్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మూడు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా రంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపి పలు తీర్మానాలు చేశారు. సమావేశాల్లో ఆమోదించిన పలు తీర్మానాలను ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బుధవారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిటేషన్ కార్డులు,ఇతర సదుపాయాలు ఇవ్వాలని జాతీయ కౌన్సిల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. డిజిటల్, శాటిలైట్, యూట్యూబ్ చానళ్ళు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో హింస, విద్వేషం, అశ్లీలత, పిల్లలపై జరిగే అమానవీయ సంఘటనలు వంటి వార్తలను ప్రసారం చేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని సమావేశం సూచించింది. డిజిటల్ వినియోగదారుల హక్కులు, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, వీడియో ఆధారిత మల్టీ మీడియా, కంప్యూటర్ జనరేటెడ్ న్యూస్ వెబ్ సైట్లు, న్యూస్ యాప్ లలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ ప్రభుత్వాలు గుర్తించాలని జాతీయ కౌన్సిల్ సమావేశాలు విజ్ఞప్తి చేశాయి. డిజిటల్ మీడియా వివిధ అంశాలపై ప్రశ్నించడం, మాట్లాడడం, రాయడం కొనసాగిస్తూనే ఉండాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఉండాలని, ప్రభుత్వ కార్యకలాపాలు సేకరించి ప్రజలకు అందించేందుకు తోడ్పడాలని సమావేశం సూచించినట్లు వారు తెలిపారు. మీడియా స్వతంత్ర, నిష్పాక్షిక, సాహసపూర్వక వ్యవస్థగా కొనసాగుతూ, ప్రజల ప్రతీ శబ్దాన్ని వినిపించేలా కృషి చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

కేరళ,తమిళనాడు,ఉత్తర ప్రదేశ్,ఢిల్లీ రాష్ట్రాలు ఆన్ లైన్ జర్నలిస్టులకు గుర్తింపు ఇవ్వడం, జర్నలిస్టులకు అధికారిక ప్రెస్ అక్రెడిటేషన్, సమావేశాల్లోకి ప్రవేశం వంటి సదుపాయాలు కల్పించడాన్ని జాతీయ కౌన్సిల్ సమావేశాలు స్వాగతిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో మీడియా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసి, డిజిటల్, వెబ్ మీడియా జర్నలిస్టులను ఇందులో చేర్చాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వాలు పాత్రికేయులను నియంత్రించే అంశంపై

సమావేశాల్లో సుదీర్ఘ చర్చ జరిగింది. అదేవిధంగా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, జాతీయ పెన్షన్ విధానం తీసుకురావాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే.విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా జరిగిన ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర గవర్నర్ ఆరీఫ్ మహ్మద్ ఖాన్ ప్రారంభించగా ముగింపు సమావేశాల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూపీ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాపంగా దాదాపు ఐదు వందల మందికి పైగా జర్నలిస్టు ప్రతినిధులు హాజరైన ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఉపాధ్యక్షులు మోహన్ కుమార్, కార్యదర్శులు నమ్రత బోరా, సంతోష్ చతుర్వేది, పులిపలుపుల ఆనందం, కే.శాంతకుమారి, కే.విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కే మిశ్రా, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్,పీజీఐ ఎంప్లాయీస్ యూనియన్స్ అధ్యక్షుడు డాక్టర్ ఇందుకాంత్ దీక్షిత్, సెక్రటరీ జనరల్ బలరామ్ యాదవ్ తదితరులు ప్రసంగించారు.



## దేశ రాజకీయాల్లో ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రికి ప్రత్యేక స్థానం

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి సెప్టెంబర్ 02 (ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం, త్యాగశీలతే శాస్త్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని కొనియాడారు. శాస్త్రి మూడు దశాబ్దాలకు పైగా దేశానికి సేవలందించారని గుర్తు చేశారు. నీతికి, నిజాయితీకి, సామర్థ్యానికి ఆయన పర్యాయ పదమని, వినయం, సహనం, దృఢచితం, అద్భుతమైన అంతర్ శక్తితో కూడిన లాల్ బహుదూర్ శాస్త్రి ప్రజల మనసును అర్థం చేసుకున్న నాయకుడిగా ఎదిగారన్నారు. అంతేకాకుండా ఆయన గొప్ప దురదృష్టితో దేశాన్ని ప్రగతి బాట పట్టించారని, మహాత్మా గాంధీ బోధనలతో లాల్ బహుదూర్ శాస్త్రి ఎంతగానో ప్రభావితమయ్యారని అన్నారు. గాంధీజీ విలువల వారసత్వం లో ముందుకొచ్చిన శాస్త్రి భారతీయ సంస్కృతికి సమున్నత సాంకేంతంగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 02( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణం లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, ఆర్యవైశ్య భవన్ ఎదురుగా గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింస మార్గాలు ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు, అనంతరం వైశ్య భవన్ లో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ కలియుగ దైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు నాణ్యత లేకుండా చేసిన వారిని శిక్షించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి ,అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, సెక్రటరీ తొడుపునూరి రాజేంద్రప్రసాద్ ,కోశాధికారి కొమురవెల్లి శ్రీనివాస్ (కెబి), వాసవీ మాత దేవాలయం చైర్మన్ చకీలం మారుతి, ముఖ్య సలహాదారులు పల్ల కిషన్, యువజన సంఘం గౌరవ అధ్యక్షడు నాగమల్ల ప్రశాంత్, అధ్యక్షుడు మాడూరి సందీప్ కుమార్,సెక్రటరీ చకీలం సురేష్ ,కోశాధికారి చిట్టుమల్ల వినయ్ కుమార్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు అల్లంకి లింగమూర్తి, మాడూరి ప్రసాద్, చకిలం సత్యనారాయణ , అల్లంకి ఆనందం ,కొమరవెల్లి శ్రీనివాస్(అభిలాష్), పల్ల శ్రీనివాస్, పుల్లూరి రమేష్ ,, నార్ల శ్రీనివాస్, అల్లంకి అరుణ్ , ఐతు రాజేష్,, సముద్రాల ప్రవీణ్ కుమార్, పల్ల అశోక్, పల్ల శరత్, పల్ల అనిల్, శివనత్రి ప్రసాద్, ముత్యాల సాయి సుమంత్, చకిలం వెంకన్న ,చకీలం అరుణ్, నగునూరి చందు, మదూరి పృథ్వీ కృష్ణ, చకీలం మణిదీప్,కొమరవెల్లి సత్యం, చకీలం వెంకటేశ్వర్లు, అయితు శ్రీనివాస్, రామిడి వినీత్ సాయి,అయితు శిరీష్ కుమార్, దయిత అనిల్, కాసం సత్యనారాయణ, అల్లంకి హరీష్, పుల్లూరి శివశంకర్, ముస్త్యాల ప్రదీప్, ముస్త్యాల శ్రవణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు,

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**ఎండపల్లి, అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో 155వ గాంధీ జయంతి వేడుకలను తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆయన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాయంచు సదాశివ్, జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రచార కమిటీ చైర్మన్ కట్నం భాస్కర్, సతీష్, లక్ష్మణ్, గంప సంతోష్, రావికంటి గట్టయ్య, చంద్రశేఖర్, క్రాంతి కుమార్, శేఖర్, శివ, రమేష్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు..



**ఇల్లందకుంట అక్టోబర్ 2 (ది క్రైమ్ న్యూస్)** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని రామారావు అన్నారు గాంధీజీ గారి 155 వ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే స్వాతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ గారి 120 వ జయంతి సందర్భంగా లాల్ బహుదూర్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా వ్యవసాయపరంగా పటిష్ట పరిచిన దార్శనికుడు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ కిరణ్ మహేష్ గోపాల్ రెడ్డి సాయి రమేష్ రాజబాబు రవికుమార్ రమేష్ ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి ఫ్యామిలీ రెస్టారెంట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 02( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి ఫ్యామిలీ రెస్టారెంట్ ఆధ్వర్యంలో రేగడిమద్దికుంట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో దసరా సెలవుల సందర్భంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారాహి రెస్టారెంట్ యజమాని గుజ్జ విజయ్ రావు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ రావు మాట్లాడుతూ.. గ్రామస్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు 15 రోజులపాటు క్రికెట్ క్రీడా సంబరాలు కొనసాగుతాయని చివరి రోజున గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా పదివేల రూపాయలు, రెండవ బహుమతిగా 5000 రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు ఒజ్జసతీష్, జూపల్లి తిరుమల్ రావు, కంకటి నరేష్, ఆర్గనైజర్లు సాయి కృష్ణ, అలీమ్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జీవితమే మనకు మార్గదర్శకం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ది క్రైమ్ న్యూస్:** మహాత్మా గాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకుని అశ్వాపురం గ్రామం లోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అతి సామాన్య కుటుంబంలో జన్మించి ప్రపంచంలోని అత్యున్నతమైన విశ్వవిద్యాలయం నుండి లా డిగ్రీ పూర్తి చేశారని, భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో తెల్లవారిపై శాంతి, అహింసా మార్గాల ద్వారా భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలక భూమిక పోషించారని అన్నారు. గాంధీజీ జీవన విధానం, అవలంబించిన నీతి నిజాయితీ మరియు ఆయన జీవితమే భారతీయులకు మార్గదర్శకమని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉన్న సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేయాలని తేనెటీగల పెంపకం చేపట్టాలని దాని ద్వారా అధిక ఆదాయం రైతులకు చేకూరుతుందని తెలిపారు. పుట్టగొడుగుల పెంపకం ద్వారా మంచి లాభాలను సాధించవచ్చు అన్నారు. పశువుల కొట్టాలు నిర్మించుకొని వాటి నిర్వహణ ఖర్చులు ఉపాధి హామీ పథకం ద్వారా ఆరు నెలల్లో పొందవచ్చు అని తెలిపారు. రైతులు పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని రక్షించుకుంటే పొలాల్లోని బోర్లు ఎప్పటికీ ఎండిపోవున్నారు. ఆ నీటి కుంటల్లో చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక



వృద్ధాశ్రమంలోని వృద్ధులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, డి ఎల్ పి ఓ సుధీర్, ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ అరుణ, తాసిల్దార్ స్వర్ణ, అటవీ శాఖ అధికారి సిద్దబోయిన రమేష్, ఎండిఓ గంట వరప్రసాద్, ఎంపీ ఓ ముత్యాల రావు , పంచాయతీ కార్యదర్శులు దాసరి మల్లేశం, మధు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

**పెద్దపల్లి, అక్టోబర్ 02 (ది క్రైమ్ న్యూస్):** ప్రకృతిని ఆరాధిస్తూ.పూలను పూజిస్తూ, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా బతుకమ్మ పండుగను అంగరంగా వైభవంగా తెలంగాణ మహిళలు జరుపుకొంటారు.ఒక్కేసి పువ్వేసి చందమామ.ఒక్కజాములాయే చందమామ.. అంటూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. బతుకమ్మను పేర్చడానికి సేకరించిన పూలను పవిత్రమైనవిగా భావిస్తారు. భక్తిభావంతో.పవిత్ర మనస్సుతో పూలను సేకరిస్తారు. అయితే పూలను అంచెలంచెలుగా సమానంగా ఉండేలా పేర్చేలప్పుడు ఆ పూల కాడలు చేతులతో సమానంగా చించి వేయాలి. కత్తితో కోసినా... నోటితో కొరికినా ఆ పూలు ఎంగిలై మలినమవుతాయి. ఇలా పూర్వ కాలంలో కొందరు మహిళలు నోటితో కొరికి పేర్చడంతో అప్పటి నుంచి పెత్రామాస (పెద్దల అమవాస్య) సందర్భంగా ఆడే బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అని అంటారని ప్రతీతి. తీరొక్క పూలతో ఈ బతుకమ్మ వేడుకను 9 రోజులపాటు నిర్వహిస్తారు. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.బతుకమ్మ ఆడారు. పట్టణ కేంద్రంలోని జరిగిన వేడుకలకు పుర ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ఎమ్మెల్యే విజయరమణ రావు ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండుగ మూడు పండుగల సమ్మేళనంగా జరుపుకునే పసందైన వేడుక. అమావాస్యను తొలి రోజుగా బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పేర్చుతారు. సాయంత్రం చావడి వద్దకు తీసుకొచ్చి ఆడుతారు. ఎంగిలి పూలు వేస్తారు. అమావాస్యకు ముందు ఐదు రోజులు 'బొడ్డెమ్మ' ఆడిన అనంతరం.. అమావాస్య రోజు నుంచి తొమ్మిది రోజులపాటు ఈ ఆట సాగుతుంది. ఈ పండుగ వచ్చిందంటే చాలు ఆడపడచులు తమ సొంతూళ్లకు చేరుకుంటారు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతుందిమొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానెబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ ఈ ఏడాది అక్టోబర్ 2న పెత్తర అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ వేడుకలు 10వ తేదీ సద్దుల బతుకమ్మతో ముగియనుంది. భాద్రపద అమావాస్య రోజు ఈ వేడుక మొదలవుతుంది. ఈ బతుకమ్మలో వాడే పూవ్వులో కూడా ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి అయితే మొదటిరోజు జరుపుకొనే బతుకమ్మను పూలను పేర్చినప్పుడు నోటితో కాడలను తెంచుతారు. అంతేకాదు వీటిని అమావాస్యకు ఒకరోజూ ముందుగానే తెచ్చి పెడతారు కాబట్టి వీటిని ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు. ముఖ్యంగా ఈ సమయంలో వర్షాలు కూడా బాగా పడతాయి. దీంతో చెరువులు, బావులు అంత జలకళ సంతరించుకుంటుంది బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో. అంటూ బుధవారం సాయంత్రం ఎంగిలి పూల బతుకమ్మ వేడులు బతుకమ్మలను పెట్టి చిన్న పెద్దలు ఆట పాటలతో వీధులన్నీ మార్మోగాయి బతుకమ్మ ప్రతిమ తయారైన రోజు సాయంత్రం ఇంటి ముందు ఆవుపేడ, ఎర్రమట్టితో అలికి ముగ్గులు వేస్తారు. ముగ్గులపై బతుకమ్మను ఉంచి మహిళలు, పిల్లలు జీవనశైలికి సంబంధించి, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లకు సంబంధించి, ఆడవారి కష్టసుఖల గురించి పాటలు పాడుతూ బొడ్డెమ్మలేస్తారు. పెళ్లి కావాల్సిన వారు పండుగ తొలిరోజు నుంచి తొమ్మిది రోజులపాటు బతుకమ్మను గౌరమ్మగా కొలిస్తే మంచి వరుడు రావడంతోపాటు సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని నమ్మకం.పూనాస పంటలుగా వచ్చే వాటితో ఐదు రకాల పిండి వంటలు చేసి, ఐదు రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను కొలిస్తే పూలు, గుమ్మడి పూలు, పున్నాగ పూలు, కట్ల పూలతో చేసే దద్దోజనం, పాయసం, పులిహోర, కేసరి అనే ఐదింటిని నైవేద్యాలుగా పెడుతారు. ఈ వంటకాలు శరీరానికి మేలు చేస్తాయి.. దేశమంత నవరాత్రుల సంబరాలు ప్రారంభమయ్యే రోజుకు ఒక రోజు ముందుగానే తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలు మొదలవుతాయి. అమావాస్య రోజు నుంచి తొమ్మిది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా



వేడుకలు జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేల ఈ పండుగ జరుపుకుంటారు. అక్టోబర్ 2 నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఐతే మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ చేసుకుంటారు. అసలు ఎంగిలి పూల బతుకమ్మ అంటే ఏంటి? దానికి ఆ పేరు ఎలా వచ్చింది అనే విషయం ఈరోజు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.ముందు రోజు నుంచే ఆడవాళ్లు చెట్లు పై కనిపించిన అందమైన రంగు రంగుల పూలన్నీ కోసి తెచ్చి పెట్టుకుంటారు. మొదటి రోజు చేసుకునే ఎంగిలి పూల బతుకమ్మ పేర్చుకునేందుకు సిబ్బిలు, తంగేడు పూలు, గునుగు, తామర, చామంతి, బంతి, సీత జడలు పూలు ఎక్కువగా వినియోగిస్తారు. ముందుగా తంగేడు పూలు పెట్టుకుని ఆ తర్వాత రంగులను బట్టి పూలను అమర్చుకుంటారు.ఎంగిలి పూల బతుకమ్మ కోసం ముందు రోజే పూలు తెచ్చి నీళ్లలో వేసుకుని ఉంచుతారు. అలా పూలు నిద్ర చేస్తాయి. అందుకే ఎంగిలి పూలు అంటారు. అది మాత్రమే కాదు పూలకు ఉన్న ఆకులు, కాడలు తెంచడం కోసం కత్తెర లేదా నోటితో వాటిని కట్ చేస్తారు. అంటే ఎంగిలి చేసినట్టు అర్థం వస్తుంది. పితృ పక్ష అమావాస్య రోజు బతుకమ్మ తొలి రోజు వేడుక జరుపుకుంటారు.ఈరోజు చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను తలుచుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాత కాస్త భోజనం చేసి బతుకమ్మ తయారు చేస్తారు. భోజనం చేయడాన్ని ఎంగిలి పడటం అంటారు. అందుకే ఆ పేరు వచ్చిందని అంటున్నారు

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుక నిర్వహణ

**కరీంనగర్ టౌన్,అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్):** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించుటలో కీలక పాత్ర పోషించిన ఘనుడన్నారు. అనేక దేశాలు ఆయన మార్గాలను నేటికీ



అనుసరిస్తునయన్నారు. మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ ముందుతరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ (సీ.సీ.ఆర్.బి.) విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి(సంక్షేమం) లతో పాటు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంగిలిపూల బతుకమ్మ...



**కరీంనగర్ టౌన్, అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంగిలి బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ మహిళా సిబ్బంది రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. అలాగే లయబద్ధంగా కోలాటమాడారు.పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ సంబురాల ప్రారంభం సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ మహిళలు, ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు...

**ఇల్లందకుంట అక్టోబర్ 2 (ది క్రైమ్ న్యూస్)** శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవాలను గురువారం రోజు నుండి ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మీడియాతో సుధాకర్ మాట్లాడుతూ గురువారం రోజున నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై ఈనెల 12వ తేదీ దసరా రోజు వరకు రోజుకు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



## ఎమ్మెల్యే చొరవతో జలపాతం రోడ్డు మరమ్మత్తులు

### సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సబ్బితం ఆయకట్టు రైతులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి మండలంలోని సబ్బితం గట్టుసింగారం జలపాతం (వాటర్ ఫాల్) వెళ్ళు రోడ్డు గత 10 సంవత్సరాల నుండి గుంతలు పడి బురద మయంగా మారి వర్షాకాలం వచ్చిందంటే గ్రామం లోని రైతులు పొలం పనులకు వెళ్ళాలన్నా,పర్యాటకులు జలపాతం సందర్శనకు వెళ్ళాలన్నా అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్డు మరమ్మతులు చేయాలని పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రమణ రావుకు తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గత నెలలో తనే స్వయంగా జలపాతం వద్దకు వెళ్లి బురద గుంతలతో వున్న రొడ్డును, జలపాతాన్ని పరిశీలించి రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎంఎల్ఏ అప్పటికప్పుడే రోడ్డు కు తాత్కాలిక మరమ్మతులు చేయుటకు మొరం వేసి చదును చేయిస్తానని హామి ఇచ్చారు. నెల రోజులలోనే అత్యవసర పనుల క్రింద 5 లక్షలు రూపాయలు కేటాయించి పనులు చేయుటకు ఆదేశించారు. అట్టి నిధులతో బుధవారం సబ్బితం నుండి గట్టు సింగారం జలపాతం వరకు రోడ్డుకు ఇరు వైపుల వున్న చెత్త,ముళ్ళపొదలను జేసీబీ ద్వారా తొలగించి రోడ్డు పై మొరం పోసి చదును చేయిండంతో సబ్బితం ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ విజయ రమణారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్,యూత్ కాంగ్రెస్ నాయకుడు కందుల అశోక్, మధాసు రాజయ్య,కల్లిపెల్లి కిష్టయ్య,నూనె రమేష్,గుమ్మడి ప్రసాద్ పాల్గొని ఎంఎల్ఏ గారికి కృతజ్ఞతలు తెలిపారు.



## గాంధీ మార్గాన్ని అందరూ అనుసరించాలి

### పీర్జాదిగూడలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్)** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని





మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ చేసిన అసమానమైన కృషిని స్మరించుకుంటూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని, గాంధీ మార్గాన్ని అందరూ అనుసరించాలి. ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలను తమను తాము పునఃసమీక్షించు కోని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ఆంజనేయులు, యాసరం శ్రీనివాస్, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, చిర్ర సంతోష్, శంకర్రావు, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఓకే రన్ జెండా ఊపి ప్రారంభించిన సీఐ తిరుమల్ గౌడ్

### - సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 కె రన్...!

### - నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా మారథన్.

**హుజురాబాద్ అక్టోబర్ 2 (ది క్రైమ్ న్యూస్)** :సాహితి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు బుధవారం హుజురాబాద్ పట్టణంలో నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవేర్నెస్ కార్యక్రమం 2కె రన్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్,పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ జండా ఊపి మారథన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని అటువంటి యువతను మంచి మార్గాలు నడపడం కోసం సాహితి ఫౌండేషన్ చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి కుటుంబాలకు ఆసరాగా లేకుండా పోతున్నారని సమాజాన్ని రక్షించాల్సిన విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అటువంటి యువతకు మార్గదర్శకంగా సాహితి ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా టూకే రన్ లో గెలుపొందిన సభ్యులకు ఫౌండేషన్ కోఆర్డినేటర్లు మెమొంటో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,సాహితి ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొలిపాక రమేష్, ఫౌండేషన్ కోఆర్డినేటర్లు ఏనుగు మహిపాల్ రెడ్డి, కొండం శ్రీధర్ రెడ్డి, సంతోష్, మహమ్మద్ అంకుష్, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మహేష్, ప్రశాంత్, 200 మంది వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఎండపల్లి, అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్ల పంపిణి చేశారు. మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ మన దేశం కోసం చేసిన సేవలు మరువలేనివాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి గౌడ్,జిల్లా అధికార ప్రతినిది సందీప్ రెడ్డి, అసెంబ్లీ అధికార ప్రతినిధి విజయ్, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ గోళ్ళ తిరుపతి, చెగ్యం మాజీ ఎంపీటీసి రంగు తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు రమేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉదయ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్,నాయకులు గెల్లు శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ గుమ్ముల వెంకటేష్, డైరెక్టర్స్ ప్లోజ్ శ్రీనివాస్, సప్ప లింగయ్య, ప్రవీణ్, రవి, దుంపట సత్యం, బోరకుంట రాజయ్య, కుశ లక్ష్మణ్, భైరం రెడ్డి, గుర్రాల శ్రవణ్, తిరుపతి, శశి హరీష్, మల్లేష్, తిరుమలేష్, అజయ్, నర్సయ్య, జనర్ధన్, నరేష్, రాకేష్, జితేందేర్, వెంకటస్వామి, సురేష్, శ్రీనివాస్, అప్సర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్,అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్)** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోతి రాంపూర్ వద్ద గల గాంధీ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి మహాత్మా గాంధీ అహింసా మార్గంలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించడానికి ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఎం డి తాజ్,చర్ల పద్మ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల నర్సయ్య,కాశెట్టి శ్రీనివాస్,టెల భూమయ్య,కోడూరి రవీందర్,దిలీప్ కుమార్,చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు.



## పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీవో కాటం భాస్కర్ దుస్తులను అందజేశారు. అలాగే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనుల గూర్చి వివరించడం జరిగింది. అలాగే 19 మంది గ్రామపంచాయతీ సిబ్బందికి వారి సేవలను గుర్తిస్తూ శాలువాలతో సత్కరించారు అలాగే వారికి నిత్యవసర వస్తువులను అందజేశారు. కమాన్ పూర్ అంగడి బజార్లో స్వచ్ఛత ఈ సేవ మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీపై రాద్ధాంతం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ పై బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతీలు ఆరోపించారు. బుధవారం కమాన్ పూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మరియు మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు కొరుగంటి చందర్ దాసరి మనోహర్ రెడ్డిలు కలెక్టరేట్కు వెళ్లి సమర్పించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రైతులను ఏనాడు పట్టించుకోలేదని రుణమాఫీ చేస్తానని కేసీఆర్ చెప్పి దశలవారీగా తూతూ మంత్రంగా చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని దీంతో బిఆర్ఎస్ వారికి మింగుడు పడక లేని ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నాయని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం ఆ ని స్పష్టం చేశారు. రుణమాఫీ క్రెడిట్ అంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి దంచడంతో టిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడక కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మల్యాల రామ్చరణ్ గౌడ్, గాండ్ల మోహన్, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, ఆకుల ఓదెలు, ఖడ్గం రవీందర్, శీలాలపు మల్లయ్య, కుక్క రవి, పిడుగు నరసయ్య, అరిసె ఎల్లయ్య, పిడుగు శంకర్, తూండ్ల కనకయ్య, భద్రపు శంకర్, ఇనగంటి పాపారావు, చింతపండు మధు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కమాన్ పూర్ పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా పీ. హెచ్. సీ వైద్యాధికారిణి స్వాతి తో ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు, ట్యాబ్లెట్స్ అందుబాటులో ఉన్నాయా లేవా.. రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందా. రోజు ఎంతమంది ఓపి లు చూస్తున్నారు. ఇలా పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందేలా భాద్యతగా పని చేసి మంచి పేరు సంపాదించుకోవాలని వైద్యాధికారినికి సూచించారు.

## ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనే, లక్ష్యాలుగా కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** సామాజిక ఉద్యమ సారధి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2 ఆవిర్భావం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయం వద్ద బుధవారం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయగా జిల్లాకార్యదర్శి కల్లెపల్లి అశోక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనం కులవివక్ష వ్యతిరేకంగా ఒక చారిత్రాకవ సరంగా కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు. వందల సంఘాలను ఐక్యం చేసిందని,రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పుల్లయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ కు ఉందన్నారు. 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కెవిపిఎస్ అనేక సంఘాలను కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించిందన్నారు. రాష్ట్రంలో దళితుల పైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా నిలబడిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ ఎట్రా చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందని, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండవమడుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నవీన్, వెంకటస్వామి, శ్రీను, నరసయ్య, ఇమ్రాన్, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి మారుపేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల

# బాధితుల సమస్యను పరిష్కరించండి

- ఆర్ ఎల్ సి ఒప్పందం ప్రకారం మారుపేర్ల సర్క్యులర్ విడుదల చేయాలి - ఒప్పందం ప్రకారం సర్క్యులర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించాలని నిరసన
- ఆర్జీ-త్రీ జి.యం కార్యాలయం ముందు శాంతియుత నిరసన - సింగరేణి మారుపేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలో మారుపేర్ల సమస్య వల్ల కారుణ్య నియామకాల ద్వారా తమకు వచ్చే ఉద్యోగాలను పొందలే కపోతున్నామని సింగరేణి మారుపేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు మంగళవారం రామగిరి మండలం సెంటనరీకాలనీ లోని ఆర్జీ-త్రీ జీఎం కార్యాలయం ముందు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని జి.ఎం కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సింగరేణి మారుపేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు మాట్లాడుతూ, సింగరేణిలో కార్మికులు దాదాపు 30 సంవత్సరా లకు పైగా పనిచేసి అనారోగ్య కారణాల వల్ల మెడికల్ బోర్డు ద్వారా మెడికల్ అన్ఫిట్ అయి తమ వారసులకు డిపెండెంట్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంటే యాజమాన్యం, విజిలెన్స్ అధికా రులు ఇంటిపేరు, తండ్రి పేరు, అభ్యర్థి పేరులో ఏమాత్రం తేడా కనిపించినా రెండు పేర్లు ఉన్నాయని, మారుపేరుతో ఉద్యోగం చేశారనే కారణంతో అర్హులకు ఉద్యోగం ఇవ్వకుండా 15 సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సకాలంలో ఉద్యోగం రాక ఇతర పనులు దొరకక అర్హులైన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటుంబ పోషణ పోషించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని సింగరేణి యాజమాన్యం, కార్మిక జాతీయ సంఘాలు కలిసి లేబర్ కమిషన్ వారి సమక్షంలో ఒప్పందం చేసుకున్న సర్క్యులర్ ను త్వరగా విడుదల చేసి డిపెండెంట్ లకు ఉద్యోగం కల్పించాలని కోరారు. ఆరో విడత గుర్తింపు సంఘం ఎన్నికల ముందు కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలలో ఇదొక్కటి ఉంది. గెలిచిన తర్వాత మారుపేరులతో పని చేసే వారి పేర్లు క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. ఎన్నికలలో టీబీజీకేఎస్ గెలిచింది. బిఆర్ఎస్ అధికారంలో ఉంది. కానీ ఇది అమలు కాలేదు మళ్లీ ఎన్నికలు వచ్చాయి. టీబీజీకేఎస్ ఓడిపోయి ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా వచ్చింది. ఏఐటీయూసీ కూడా ఎన్నికలకు ముందు తాము గెలిస్తే ఈ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఏఐటీయూసీ సంఘం నాయకులైన సింగరేణిలో మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తారా లేదా కార్మిక సంఘాలు ఎన్నికలవేళ హామీ ఇస్తున్నాయి గెలిచాక పట్టించుకోవడం లేదు. కేవలం ఎన్నికల అంశం గాని దీనిని కార్మిక సంఘాలు బావిస్తున్నాయి. దీనితో ఏళ్లు గడుస్తున్నా పేర్ల క్రమబద్ధీకరణకు మోక్షం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వెంటనే ఆర్ ఎల్ సి ఒప్పందం ప్రకారం మారుపేర్ల సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం బాలు గౌడ్, లక్క శ్రావన్, పొన్నం వెంకటేష్, తిరుమల శ్రీనివాస్, గండిచెర్ల వెంకటస్వామి, బుగ్గ వరుణ్ కుమార్, రంజిత్, నవీన్, హారీష్, సునీల్ రెడ్డి, సంకీర్త, డిపెండెంట్లు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ..!




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన మాదాసు సాగర్ తన తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థకంగా నాలుగు నిరుపేద కుటుంబాలకు క్వింటల్ బియ్యం పంపిణీ చేశారు. జూలపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి రాజేష్, వలస కుటుంబీకులైన విలాసాగరం కిరణ్, పెద్దపల్లి రమేష్ లు ఇటీవల మృతి చెందగా ఈ మూడు కుటుంబాలకు 25 కిలోల బియ్యం చొప్పున 75 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే జూలపల్లి గ్రామానికి పొట్టకూటి కోసం సర్కస్ చేయడానికి వచ్చిన సదరు కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. మానవత దృక్పథంతోనే నిరు పేద కుటుంబాలకు తనవంతుగా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం పట్ల సాగర్ ను పలువురు అభినంధించారు.

## నిత్యావసర వస్తువుల ధరలు పైపైకి

- ధరల పెరుగుదల పై నియంత్రణ చర్యలు తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే పట్టించుకోని ప్రజా ప్రతినిధులు
- ధళారులు, వ్యాపారులతో కుమ్మైకైన అధికార యంత్రాంగం
- ధరల పెరుగుదల వల్ల విలవిలలాడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు
- అధిక ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పైపైకి వెళితే, ధరల పెరుగుదల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం వల్ల పండుగ పూట నిత్యావసర వస్తువులైన నూనేలు, పప్పులు, ఉల్లిగడ్డ, వెల్లిగడ్డ, కూరగాయలు ధరలు విపరీతంగా పెరిగి, పేద, మధ్య తరగతి ప్రజలు వాటిని కోనుగోలు చేసే పరిస్థితి నెలకొందని, ధరల పెరుగుదల పై ప్రభుత్వం, అధికారుల నియంత్రణ చర్యలు లేక పోవడం మూలంగా ఇట్టి పరిస్థితి ఏర్పడిందని సిపిఐ పెద్దపల్లి జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా గోదావరిఖని మరియు ఇతర మార్కెట్లోకి ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం వెళితే లీటరు నూనే పాకెట్ 110 నుండి 140 రూపాయలు పెరిగిందని, ఉల్లిగడ్డ 30 నుంచి 60 రూపాయలు పైన పలుకుతుందని, 80 రూపాయలు పెరిగె అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారని, వెల్లుల్లి కిలో 400 రూపాయలు పైన ధర ఉందని, అల్లం కిలో 100 రూపాయల నుండి 200 ధర పెరిగిందని, బియ్యం, పప్పుల ధరలు పెరిగాయని, మాంసం ధరలు విపరీతంగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ధరల పెరుగుదల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ లేక పోవడం మూలంగా వ్యాపారులు తమ ఇష్టానుసారం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలు అధిక రేట్లకు కొనుగోలు చేయడం వల్ల ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ధరల పెరుగుదల పై సంబంధిత అధికారులు నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల వ్యాపారులు, దళారులు ఒక్కటై ప్రజలను తీవ్ర ఆర్థిక నష్టానికి గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దళారులు , వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు కావడం వల్ల ధరలు పెరుగుతున్నాయని ప్రజలు అంటున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల పెరుగుదల పై నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం వల్ల బడా వ్యాపారులు, దళారులు కుబేరులు అవుతున్నారని, పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు స్పందించి ధరల పెరుగుదల పై నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించిన గాంధీ మహాత్ముడు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర వహించిన వారిలో గాంధీ మహాత్ముడు ఒకరని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి మల్యాల రామ్ చంద్రంగౌడ్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో గాంధీ మహాత్ముని జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అహింస శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటన్ పాలనను ముగించారు అని పేర్కొన్నారు భారతదేశ చరిత్రలో ఇది అరుదైన ఘట్టం అని అన్నారు ప్రపంచవ్యాప్తంగా గాంధీ చెప్పిన శాంతి న్యాయం సమానత్వం అనే ఉద్యమాలను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల మోహన్ బొల్లంపల్లి తిరుపతి గౌడ్ కటకం రవీందర్ ఆకుల ఓదెలు షీలారపు మల్లయ్య కుక్క రవి అరిసె ఎల్లయ్య పిడుగు నరసయ్య పిడుగు శంకర్ తూండ్ల కనకయ్య బాద్రాభిషేకం ఇనగంటి పాపారావు చింతపండు మధు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల తహసీల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో కిరణ్, గోస్కుల రజిత, చిరంజీవి, కట్ట కుమార్ అలాగే ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీఓ భాస్కర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**పెద్దపల్లి, సెప్టెంబర్ 02 (ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా లోని ఓదెల గ్రామానికి చెందిన ముద్దసాని సమ్మయ్య (48) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు. సమ్మయ్యగత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మృతుని భార్య ముద్దసాని స్వరూప తెలిపిన వివరాల ప్రకారం తన భర్త అయిన ముద్దసానిసమ్మయ్య తండ్రి రాయమల్లు పెళ్లి అయ్యి 20 సంవత్సరాలు ఐన ఇంకా పిల్లలు పుట్టలేదని మానసికంగా బాధపడుతూ మద్యానికి బానిసై , జీవితం విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు మృతుని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భరోసా ఇస్తున్న అభివృద్ధి భాధ్యత నాది : ప్రణవ్

- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు - ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తున్న ప్రజలు
- ఉప్పలపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లోకి చేరిక



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతి కార్యకర్తకు,నాయకునికి నేనున్నానని భరోసానిస్తూ,వారికి అండగా ఉంటానని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ మండలం ఉప్పలపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడనని,నా మీద నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని హుజురాబాద్ లోని గడపగడపకు అందే వరకు కృషి చేస్తానని తెలిపారు. ఆపదలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు.

# కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి పోరాటం

## సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పోరాటం చేస్తుందని, కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ అన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సెక్టార్ టూ లో ఉన్న బి జోన్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంస్థ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాలు చేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం తో మాట్లాడిన సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలని, 22 జీ.ఓ ను అమలు చేయాలని, కోల్ ఇండియా లో అమలు అవుతున్న హై పవర్ కమిటీ వేతనాలు, కార్మిక కుటుంబాలకు ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, యాజమాన్యం ప్రకటించిన కార్మిక ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని అడిగిన సందర్భంగా, కంపెనీ కి వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉందని, వారికి కూడ వాటా చెల్లించాలని డిమాండ్ చేయగా, యాజమాన్యం ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా బోనస్ దసరా పండుగ కు చెల్లించేందుకు అంగీకరించిందని, ఇది కాంట్రాక్టు కార్మికుల కు ఏఐటియుసి సాధించిన ఘనత అని ఆయన అన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ అందరికి చెల్లించే విధంగా ఆయా ఏరియాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు కార్పొరేట్ కు పంపెవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఇట్టి బోనస్ చెల్లించేందుకు సెప్టెంబర్ 28 లోపు సంబంధించిన అధికారులు కాంట్రాక్టు కార్మికుల వివరాలు కార్పొరేట్ కు పంపించాలని యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందని, కాని ఇంకా పూర్తి స్థాయిలో వివరాలు అందలేదని మరల సర్క్యులర్ జారీ చేసిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సింగరేణి లో రాబోయే రోజుల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వహించి హక్కుల కోసం కృషి చేస్తామని, కాంట్రాక్టు కార్మికులందరు ఐక్యంగా ఉండి ఏఐటియుసి పిలుపు ఇచ్చె పోరాటాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇందుర్తి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా విశ్వపతి లింగమూర్తి చారి



**ది క్రైమ్ న్యూస్ రిపోర్టర్ చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో బుధవారం రోజున విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా విశ్వపతి లింగమూర్తి చారి, ప్రధానకార్యదర్శి గా మామిడాల సాంబమూర్తిచారి, ఉపాధ్యక్షునిగా మంతెన మధు చారి ఆర్గనైజర్ మామిడాల రాజశేఖర్ కోశాధికారిగా చెల్పూరి రవీంద్ర చారి, కార్యదర్శిగా బండోజు రాజేందర్ చారి, సలహాదారులుగా కొత్తపెల్లి రాజేశంచారి,పెండోట రఘునాథ చారి,మంతెన కుమారస్వామిచారి కార్యవర్గ సభ్యులు నీడిగొండ రమేశ్ చారి,కొక్కొండ సతీష్ చారి, ,ని ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. వీరి ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు ధన్యవాదములు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు విశ్వపతి లింగమూర్తికి ప్రధాన కార్యదర్శి మామిడాల సాంబమూర్తి ఉపాధ్యక్షుడు మంతెన మధు మాజీ కోశాధికారి చిలుపురి శంకరాచారి తాజా మాజీ అధ్యక్షుడు చెల్పూరు విష్ణుమాచారి మాజీ కార్యదర్శి మంతెన సాంబమూర్తి మాజీ ఉపాధ్యక్షుడు శ్రీరాముల రాజయ్య కి సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షులు విష్ణు మాజీ ఉప సర్పంచ్ ఉత్తమాచారి తదితరులు పాల్గొన్నారు

## ముత్తారంలో జాతిపిత జయంతి వేడుకలు




**ముత్తారం.అక్టోబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

**ముత్తారం.అక్టోబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ మనోజ్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు అదే గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ వినతి పత్రం అందజేశారు.బిల్ కలెక్టర్ మనోజ్ సమయ పాలన పాటించడం లేదని,భూపాలపల్లి జిల్లాలోని మల్హార్ మండలం తాడిచర్ల గ్రామంలో నివాసం ఉంటూ అక్కడి నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నాడని తెలిపారు. గ్రామపంచాయతీ సంబంధించిన వస్తువులు కరెంట్ బల్బులు,వైర్లను అమ్ముకుంటున్నాడని ఈ వినతి ద్వారా పేర్కొన్నారు. వెంటనే బిల్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

### సుందరగిరి వికలాంగుడికి స్కూటీని అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..



**చిగురుమామిడి ది క్రైమ్ న్యూస్ రిపోర్టర్:** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారూ చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల సంపత్ అనే వికలాంగుడికి స్కూటీని అందజేశారు.ఈ సందర్భంగా వికలాంగుడు ఎనగదుల సంపత్ మాట్లాడుతూ తనను గుర్తించి తనకు స్కూటీని అందించి ఆదుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకూరు రవీందర్, కాంగ్రెస్ డి సి సి ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, డి సి సి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఠాగూర్ నరేందర్ సింగ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, పచ్చిమట్ల లక్ష్మి,యువజన కాంగ్రెస్ నాయకుడు ఎనగందుల శివ కుమార్,ఠాగూర్ దిలీప్ సింగ్ పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుతూ కుప్పకూలిన మహిళ



**ముత్తారం.అక్టోబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన బతుకమ్మ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. గ్రామంలో సాయంత్రం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాదాసి స్వరుప (45) అనే మహిళ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందింది.స్వరూప గతంలో మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్లు స్థానికులు తెలిపారు.దీనితో స్వరూప మెదడుకు సంబంధించిన వ్యాధితో మృతి చెందిందా లేక గుండెపోటుతో మృతి చెందిందా అని తెలియాల్సి ఉంది.మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉండగా గతంలోనే వివాహం జరిగింది.భర్త పది సంవత్సరాల క్రితమే మృతి చెందాడు.స్వరూప మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు నెలకొన్నాయి.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

### - కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆడబిడ్డలకు న్యాయం

### - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని మాటేడు గ్రామంతో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.ప్రజల జీవనం లో భాగమైన బతుకమ్మ పండుగ ఖండాంతరాలకు విస్తరించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందన్నారు. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులు మహిళలు ఆనందోత్సాహాలతో పండుగలు జరుపుకోవాలని కోరారు.మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్కుటి గజానంద్,భూసాని రాము, శ్రీనివాసరావు, కొలుపుల శంకర్,దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కర్నే నాగజ్యోతి నాగరాజు,కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్, నరేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,అచ్చిరెడ్డి, వరప్రసాద్,వెంకటాచారి, మనోహర్, ముద్దసాని సురేష్, వల్లపు శోభ యాకయ్య, చిదిరాల రవి, వెలుగు మహేశ్వరి, అనిత, నల్లమాస మహేష్,సురేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షతను అంతం చేయడమే కెవిపిఎస్ లక్ష్యం

### కెవిపిఎస్ నూతన మండల అధ్యక్షుడిగా వేర్పుల మహేష్

**తొర్రూర్ , ది క్రైమ్ న్యూస్:** దేశంలో కుల వివక్షతను అంతం చేయడమే కెవిపిఎస్ లక్ష్యమని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డొనక దర్గయ్య అన్నారు. బుధవారం కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో సంగం జెండా ను ఆవిష్కరించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా సహాయకార్యదర్శి డొనుక దర్గయ్య పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కెవిపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడిగా వేర్పుల మహేష్ ను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. భారతదేశంలో దళితుల పట్ల వివక్షత చెబుతున్నారని, కుల వివక్షతకు వ్యతిరేకంగా కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2న ఏర్పడింది అప్పటినుంచి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక సంఘం కుల వివక్షత వ్యతిరేకత పోరాటాల సంఘం అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని సైకిల్ యాత్ర చేసి దాని ద్వారా ఎస్సీ సబ్ ప్లాన్ సాధించామని వారు అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి బహుమతిగా 2,50,000 కి పెంచేందుకు కృషిచేసిన సంఘం కెవిపిఎస్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి ప్రతాప్, వెంకన్న, బాలాజీ, నరేష్, శేఖర్, రమేష్, వీరన్న, రాజు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత సిద్ధాంతాలు, ఆశయాలు యువతకు ఆచరణీయం

### రేకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్



**ది క్రైమ్ న్యూస్ రిపోర్టర్ చిగురుమామిడి:** గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడవాలని, జాతిపిత సిద్ధాంతాలు, ఆశయాలు యువతకు ఆచరణీయమని రేకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్ కొనియాడారు. చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో 155 వ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గాంధీ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి గోదారి అజయ్ కుమార్ మాట్లాడుతూ... గాంధీజీ సేవలను గూర్చి కొనియాడారు. దేశానికి స్వతంత్రం సాధించడానికి ఆయన పోరాటాలు గుర్తు చేసుకున్నారు. మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని చెప్పారు.అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### లక్ష్మీపూర్ లో ఘనంగా మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ అహింస మార్గం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారు అని అన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో భారతదేశానికి బ్రిటిష్ వారి నుండి విముక్తి కలిగించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బండారి హారిష్, ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షులు పత్తెం ప్రశాంత్, నాయకులు ఆసరి రమేష్ యాదవ్, గుండేటి లక్ష్మీనారాయణ, చుక్క మహేష్, ఎర్ర కరుణాకర్, అమ్ముల ప్రశాంత్, కాల్వ సురేష్, సుంక సందీప్ పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయం ఆలయ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొప్పుల శ్రీపాద రావు, కోశాధికారీగా ఎన్నికైనా కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్(మాజీ సర్పంచ్)ని ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు కొప్పుల రాంచందర్ రావు, పెంచాల అభిలాష్, ఉన్నగొండ మధుకర్ రావు, బర్ల శ్రీకాంత్, కోడారి సధయ్య, కొప్పూరి సురేష్, గొర్రె కొమురయ్య, భద్రపు రంగయ్య, తదితరులు పాలుగోన్నారు.

### ఘనంగా మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**ఎండపల్లి, అక్టోబర్02(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ 155వ జయంతితో పాటు భారత దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... గాంధీజీ సత్యం అహింస అనే రెండు ఆయుధాలతో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం రావడానికి ముఖ్య కారణంగా నిలిచారని, చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకు అనే నినాదంతో ముందుకు వెళ్లారని అన్నారు. మన దేశ ప్రజలు గాంధీని జాతి పిత అని పిలుస్తారని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశం రెండవ ప్రధానిగా పనిచేశారని, స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఇతనికి మరణానంతరం 1996లో భారతరత్న అవార్డు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సంయుక్త కార్యదర్శి రేణికుంట సుధీర్, ప్రచార కార్యదర్శి రాజేందర్, కార్యవర్గ సభ్యులు కిరణ్, జవాన్, శ్రీనివాస్, చందు, రవి, స్వామి, తిరుపతి, కుమార్, ప్రవీణ్, వర్ధవెల్లి, సతీష్, తోడేటి మల్లేష్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు...

### ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభం



**జమ్మికుంట అక్టోబర్ 2 (ది క్రైమ్ న్యూస్) :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. ఇది ప్రకృతితో మమేకమైన పండుగ. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా జానపద పాటలతో ఆడుతూ పాడుతు చేసుకునే గొప్ప పండుగ. తెలంగాణలోని ప్రతి పల్లె, పట్టణం రంగురంగుల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబ్ అవుతోంది. నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. రాష్ట్ర పండుగ అయిన 'బతుకమ్మ' ఉత్సవాలు జరుపుకునేందుకు తెలంగాణ ఆడపడుచులు సిద్ధమయ్యారు. తెలంగాణలోని పల్లెల్లో బతుకమ్మ సంబరాలను అంబరాన్నిఅంటేలా నిర్వహిస్తారు.

**మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ తో ప్రారంభం..** భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ పండుగ ఏటా 'పెత్రమాస'కు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతుంది. దీన్ని పెత్తర అమావాస్య అని ఎందుకు అలా పిలుస్తారో తెలుసా? సాధారణంగా పూలను చేయి లేదా కత్తెరతో కట్ చేస్తాం. కానీ, కొందరు నోటితో కూడా తుంచి బతుకమ్మను తయారు చేస్తారు. ఆ విధంగా మొదటిరోజు చేసే బతుకమ్మకు ఎంగిలిపూల బతుకమ్మ అని ప్రాచుర్యంలోకి వచ్చింది. జమ్మికుంట లోని స్థానిక శివాలయంలో( బొమ్మల గుడిలో ) మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి ఘనంగా బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటేఎలా చేసుకున్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ155 వ జయంతి



**పెద్దపల్లి, అక్టోబర్ 02 (ది క్రైమ్ న్యూస్)** స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావు ఆదేశాల మేరకుపెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తూ మన దేశానికి స్వతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని అలాగే అహింసా మార్గాన్ని ఎంచుకొని ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా ప్రజలకు వెళ్లి మన దేశానికి స్వతంత్రం తేవడాని కొరకై అందరి మహనీయులను కలుపుకొని బ్రిటీష్ వారిని తరిమికొట్టిన గొప్ప నాయకుడని వారు అన్నారు అలాగే ముందు ముందు మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోయి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పట్టణ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ కౌన్సిలర్లు భూత గడ్డ సంపత్ తూముల సుభాష్ రావు ఎరుకల రమేష్ తాడూరు శ్రీమాన్ పైడా రవి పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ బొడ్డుపల్లి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అభిలాష్ గంగుల సంతోష్ కళ్యాణ్ నదీమ్ పసి రఫ్ తీర్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,




ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్–31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.


## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పేట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు



ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..







ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.

## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ఫ్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



# వ్యాపారం

## పర్యాటకులకు శుభవార్త.. ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.



# చందన

# నృత్య తపస్వి



ఆమె ప్రయాణం నాట్యం. ఆమె ప్రయత్నం నాట్యకళకు జీవం పోయడం. నాలుగేళ్ల వయసు నుంచి కూచిపూడిని జీవనాడిగా చేసుకుని., 69 ఏళ్ల వయసులోనూ కళను వీడలేదు హైదరాబాద్ వాసి మద్దాలి ఉషాగాయత్రి. సుదీర్ఘ నృత్య ప్రయాణంలో భారత్‌తోపాటు దేశ విదేశాల్లో ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.వందల మంది ఔత్సాహికులు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా 200కు పైగా నృత్యాంశాలకు సోలోగా కొరియోగ్రఫీ చేశారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలికి బ్యాలే చేసి, కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును అందుకున్న డా. ఉషా గాయత్రి నృత్య ప్రయాణం తెలుసుకుంటే ఈ కళాసేవ ఒక తపస్సులా అనిపించకమానదు. "కూచిపూడి నృత్యానికి సంబంధించిన సాహిత్యం, రచనలు చాలా తక్కువగా ఉన్నాయి. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పుస్తకాలుగా తీసుకురావాలనేది నా చిరకాల స్వప్నం. దానిని నిజం చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను" అని తనను తాను పరిచయం చేసుకున్న తపస్వి ఉషాగాయత్రి తన నృత్య జీవన గమ్యాన్ని ఇలా మనముందుంచారు. "నాలుగేళ్ల వయసులో ఉదయ్ శంకర్ శిష్యుడైన దయాల్ శరణ్ వద్ద నాట్యాభ్యాసం మొదలుపెట్టాను. ఇక్కడే కథక్, ఒడిస్సీ, సంగీతం కూడా నేర్చుకున్నాను. ఆ తర్వాత ప్రఖ్యాత గురువు వేదాంతం జగన్నాథ శర్మ వద్ద కూచిపూడి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మభూషణ్ డా.వెంపటి చినసత్యం, వేదాంతం ప్రహ్లాద శర్మ వద్ద యక్షగానాలు, ప్రఖ్యాత కళాక్షేత్ర గురువు కమలారాణి వద్ద నట్టువాంగం, పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ వద్ద పదములు నేర్చుకున్నాను. 1988లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ. పూర్తయ్యింది. అంతేకాకుండా 'తెలుగు సాహిత్యంలో సత్యభామ పాత్ర వృద్ధి, వికాసం, నాట్యంలో అవతరణ' అనే అంశం మీద పరిశోధన చేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పొందాను. రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలోని నృత్య విభాగంలోనూ పనిచేశాను. ఆ తర్వాత దాదాపు పాతిక సంవత్సరాలు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేశాను. నాట్యానికే అంకితం అవ్వాలనే తపనతో ఉద్యోగానికి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నాను. 'నృత్యకిన్నెర' పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ ఆధ్వర్యంలో వందల మందికి శిక్షణనిస్తూ వచ్చాను. ఇందులో 50 మంది శిష్యులు నృత్యంలో డిప్లొమా సర్టిఫికెట్లు పొందారు. 10 మంది చిన్నారులు భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీసీఆర్‌టీ స్కాలర్‌షిప్ పొందారు. నా శిష్యులు దేశవిదేశాల్లో స్థిరపడటమే కాకుండా నృత్యంలో పీహెచ్‌డీ, ఎం.ఏ. పట్టాలు పొంది గురువులు, నర్తకులుగా అభివృద్ధి చెందారని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. పాదం కదపని వేదిక లేదు సంగీత నాటక అకాడమీ, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, టీటీడీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో ఎన్నో వందల ప్రదర్శనలు. దేశంలోని న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనే కాకుండా విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చాను. భారత స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో 1997లో మారిషస్‌లో ఇచ్చిన ప్రదర్శనకుగాను ఆనాటి ప్రెసిడెంట్ సత్కరించడం ఒక గొప్ప జ్ఞాపకం. ప్రదర్శనల కోసం శిష్యులతోపాటు యూకే, యూరోప్‌లలో పర్యటించాను.

ఎంతో ప్రోత్సాహం..

ఈ నృత్య ప్రయాణంలో నా జీవిత భాగస్వామి మద్దాళి రఘురామ్ ప్రోత్సాహం ఎనలేనిది. ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. వాటిలో .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2001లో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ అవార్డు 'హంస పురస్కారాన్ని', 2004లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం, యూరప్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ నర్తకిగా, న్యూయార్క్‌లో ఉత్తమ నాట్యగురువుగా, సిలికాన్ ఆంధ్ర అంతర్జాతీయ కూచిపూడి కన్వెన్షన్ లో ఆనాటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, మారిషస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నృత్యరత్న బిరుదుతోపాటు, ఉత్తమ నర్తకి-నాట్యగురు అవార్డులను పొందాను. 1984లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (న్యూ ఢిల్లీ) ఆధ్వర్యంలో ఉత్తమ కళాకారిణిగానూ, భారత్‌తో పాటు విదేశాల్లో నిర్వహించిన పలు అంతర్జాతీయ కూచిపూడి నృత్యోత్సవాలకు న్యాయనిర్ణేతగా సేవలందించాను. ఈ నెల 6న రాష్ట్రపతి చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక పురస్కారాన్ని వీల్‌చెయిర్‌లో ఉండే అందుకున్నా ను. నా శ్వాస ఉన్నంతవరకు కళాసేవలో తరించాలని, కళలో ఔత్సాహికులను నిష్ణాతులను చేయాలన్నదే నా తపన' అంటూ ఉషాగాయత్రి తన సుదీర్ఘ నృత్య ప్రయాణాన్ని ఎంతో ఆనందంగా మన ముందు ఆవిష్కరించారు.



# విజయ విభావరి

బెంగళూరుకు చెందిన విభా హరీష్‌ది చింతల్లేని కుటుంబం. 16 ఏండ్ల వయసులో ఆమెకు పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్) సమస్య ఉన్నట్టు గ్రహించారు. చాలా సామాన్యమైనదిగా కనిపించే ఈ హార్మోన్ సమస్య నిజానికి ఎంతో చిరాకు కలిగిస్తుంది. రుతుక్రమంలో మార్పుల నుంచి, సంతానలేమి వరకు ఎన్నో ఇబ్బందులకు దారితీస్తుంది. విభా తల్లి ఒక వైద్యురాలు కావడంతో, ఈ సమస్యకు శాశ్వతమైన చికిత్స ఉండదనీ.. ఆహారపు అలవాట్ల ద్వారా చాలావరకు అదుపులో ఉంచుకోవచ్చనీ గ్రహించారు. ఆ దిశగా అధ్యయనం చేస్తూ అసలు సమతుల ఆహారాన్ని తనే ఎందుకు మార్కెట్ చేయకూడదని అనుకున్నారు. అలా మొదలైందే కాస్మిక్స్. హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్ నుంచి జుత్తు రాలడం వరకు చాలా సమస్యలను నియంత్రించే దిశగా పోషకాహారాన్ని అందిస్తున్నారు ఆమె. అనతి కాలంలోనే కాస్మిక్స్ వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. విభా తన వ్యాపార దక్షతతో పెట్టుబడుల రియాలిటీ షో%శా% షార్క్ ట్యాంక్ న్యాయనిర్ణేతల మనసును కూడా గెలుచుకుంది. కోటి రూపాయల పెట్టుబడిని అందుకుంది. దక్షిణాది నుంచి ముంబయికి చేరుకుని, అక్కడివారిని ఒప్పించడం కష్టమైనా అసాధ్యంగా తోచలేదు అంటారు విభా. ప్రతిభకు ప్రాంతీయ పరిమితులు ఉండవు కదా!

# సంతోషానికి ఆహారానికి లింక్



## మీరెప్పుడూ సంతోషంగా ఉండాలంటే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!!

జీవితంలో ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలని కోరుకుంటాడు. అయితే ప్రస్తుత మానవుల జీవనశైలి పని విధానం వారిని సంతోషంగా ఉండనివ్వటం లేదు. విపరీతమైన పని ఒత్తిడి వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. మనం సంతోషంగా ఉండడం లేదా విషాదంగా ఉండడం అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ల మీద ఆధారపడి ఉంటుంది. సంతోషానికి ఆహారానికి లింక్ ఉంటుంది. మనకు సంతోషాన్ని కలిగించే హార్మోన్లు కొన్ని రకాల ఆహారపదార్థాలను తిన్నప్పుడు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని చెబుతున్నారు. సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచే కొన్ని రకాల ఆహార పదార్థాలు సంతోషానికి కారణమవుతాయని, వాటిని మనం ఆహారంలో తీసుకోవడం వల్ల మనం సంతోషంగా జీవించగలుగుతాం అని చెబుతున్నారు. పిఠాపురంను చుట్టుముట్టిన జగన్ సైన్యం ఇక అటువంటి ఆహారాలలో ముఖ్యమైనది బచ్చలి కూర. ప్రతిరోజు మీ ఆహారంలో బచ్చలి కూరను తీసుకుంటే సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచడంలో, మిమ్మల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల కూడా ఒత్తిడి, ఆందోళన క్రమంగా తగ్గుతుంది. ఇది మన శరీరంలోని సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని గణనీయంగా పెంచుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే సాల్మన్ ఫిష్ కూడా మన సంతోషాన్ని పెంచే హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది మెదడు పనితీరును పెంచడంతోపాటు, మానసిక స్థితిని మెరుగుపరిచి మనం సంతోషంగా ఉండేలా చేస్తుంది.బ్లూ బెర్రీస్ తీసుకోవడం వల్ల కూడా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు. ఇక అదే విధంగా అవకాడో ను మూడు బూస్టింగ్ ఫుడ్ అంటారు. విటమిన్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉండే అవకాడో మన శరీరంలో సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి సంతోషంగా ఉండాలి అనుకునేవారు ఈ ఆహారాలను తినడం అసలు మర్చిపోవద్దు.

## వివో మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3 5జీ ఫోన్‌ను గురువారం భారత్ మార్కెట్లో ఆవిస్కరించింది. గతేడాది ఏప్రిల్ లో ఆవిష్కరించిన వివో టీ2 5జీ ఫోన్ కొనసాగింపుగా మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ (%ఎఱజశీ ు3 5+%) ఫోన్ ను ఆవిష్కరించింది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, అమోలెడ్ డిస్ ప్లే, డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటాయి. రెండు ర్యామ్ స్టోరేజీ వేరియంట్లు, రెండు రంగుల్లో వివో టీ3 5జీ ఫోన్ లభిస్తుంది. ఈ నెలాఖరు నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో టీ3 5జీ ఫోన్ రెండు రంగులు కాస్మిక్ బ్లూ, క్రిస్టల్ ఫ్లేక్ కలర్స్‌లో లభిస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999లకు లభిస్తుంది.

# మీలో ఈ లక్షణాలుంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి..



## వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోండి..

వృద్ధాప్యానికి చేరువవుతున్నా కొద్ది కొందరిలో థైరాయిడ్ హార్మోన్ మోతాదుల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లెవల్స్ తగ్గడమే ఎక్కువగా జరుగుతుంది. థైరాయిడ్ లెవల్స్ తగ్గడాన్నే హైపో థైరాయిడిజమ్ అంటారు. పరీక్షలు చేయించుకోకపోతే ఈ హైపో థైరాయిడిజమ్ ఉన్నట్టు కూడా తెలియదు. లక్షణాలు స్పష్టంగా లేకపోవటం, ఇతరత్రా జబ్బుల లక్షణాల మాదిరిగా కనిపించటమే అందుకు ప్రధాన కారణం. అయితే, థైరాయిడ్ హార్మోన్ తగినంతగా లేకపోతే అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. జ్ఞాపకశక్తి, విషయ గ్రహణ సామర్థ్యం కూడా తగ్గిపోవచ్చు. అధిక బరువు, మగత, పొడి చర్మం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని చాలావరకు వృద్ధాప్య సంబంధ మార్పులుగా భావిస్తుంటారు. కానీ వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వృద్ధాప్యంలో వచ్చే హైపో థైరాయిడిజం లక్షణాల గురించి అవగాహన పెంచుకుని, అనుమానం వస్తే తక్షణమే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

హైపోథైరాయిడిజం లక్షణాలు కొలెస్ట్రాల్ పెరగటం

చాలా సందర్భాల్లో వృద్ధుల్లో ఇదొక్కటే హైపో థైరాయిడిజమ్ లక్షణం కావొచ్చు. ఎందుకంటే థైరాయిడ్ హార్మోన్లు పడిపోయినప్పుడు శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దాంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి.

గుండె బలహీనం..

హైపో థైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె వైఫల్యానికి దారితీసేవే. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నిస్సత్తువ ఆవహిస్తుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.

మలబద్ధకం..

థైరాయిడ్ హార్మోన్లు తగ్గితే పేగుల కదలికలు నెమ్మదిస్తాయి. దాంతో తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. జీర్ణమైన ఆహారం విసర్జితమవడం కూడా ఆలస్యంగానే జరుగుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

ఒంట్లో నొప్పులు..

కొంతమందిలో ఒళ్లు నొప్పులు ఒక్కటే థైరాయిడ్ సమస్యకు సంకేతం కావొచ్చు. హైపో థైరాయిడిజమ్‌లో జీవక్రియల వేగం తగ్గుతుంది. దాంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళు ,, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు తలెత్తుతుంటాయి.

మానసిక సమస్యలు..

తక్కువ వయసులో థైరాయిడ్ పనితీరు తగ్గిన వారిలో డిప్రెషన్ ఉండటం ఎక్కువగా చూస్తుంటాం. ఇది వృద్ధుల్లోనూ తక్కువేమీ కాదు. హైపో థైరాయిడిజం వృద్ధాప్యంలో కుంగుబాటుకు గురిచేస్తుంది.

మతిమరుపు..

ఏదీ ఎక్కువసేపు జ్ఞాపకం ఉండకపోవడం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపోవడం లాంటివి కూడా హైపో థైరాయిడిజమ్ లక్షణాలు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయ అవగాహనలో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి.

# చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి



## డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.

గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గూస్ బంప్స్: నిగనిగలాడుతున్న ఎర్రటి నాగుపామును చూసారా? వైరల్ అవుతున్న వీడియో..! గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.

# తేనె దివ్యౌషధమే..!

## ఇలా వాడితే విషంతో సమానమట..? తస్మాత్ జాగ్రత్త..



తేనె వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలుసు.. కానీ, దాని ప్రతికూల అంశాల గురించి చాలా మందికి తెలియదు.తేనెలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి ఆరోగ్యానికి అవసరమైన అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది.అందువల్ల శరీరంలోని అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో తేనె ఎంతో మేలు చేస్తుంది. అందుకే తేనెను అమృతంలా భావిస్తారు.ఆయుర్వేదం అనేక విధాలుగా తేనెను ఉపయోగిస్తారు.తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇది ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లను శరీరం నుండి దూరంగా ఉంచుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది తేనెపై ఆధారపడుతుంటారు.చక్కెర తినడం వల్ల బరువు పెరుగుతారు. అందుకే తీపి కోసం చాలా



రకాలుగా తేనెను వినియోగిస్తుంటారు.అయితే తేనె ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని ఎంత మందికి తెలుసు.?నమ్మడం కష్టమే కానీ, ఇది నిజమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. 1. తేనెలో చక్కెర, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నందున మీ రోజువారీ ఆహారంలో ఎక్కువ తేనెను తీసుకోవడం వల్ల మీ బరువు వేగంగా పెరుగుతుంది. దానివల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా పెరుగుతాయి.కాబట్టి మోతాదుకు మించి తేనెను తీసుకోవడం వల్ల బరువు పెరిగే చాన్స్ ఉందని అధ్యయనాలు తేల్చాయి. 2. తేనె ప్రభావం వేడిని కలిగిస్తుంది..కాబట్టి మీరు మీ ఆహారం, పానీయాలలో చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగిస్తే, అది మీ జీర్ణక్రియను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి.ఇది మీ జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. కడుపు నొప్పిని కలిగిస్తుంది.తేనెను అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో మంట సమస్య కూడా పెరిగే చాన్స్ ఉందట. మెల్లమెల్లగా జీర్ణ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. 3. తేనె ఎక్కువగా తినడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.దీంతో మధుమేహం బారిన పడే అవకాశం కూడా ఉంది. కాబట్టి అన్ని ఆహార పానీయాలలో తేనెను ఉపయోగించవద్దు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు తేనె చాలా హానికరం.తేనె అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుతుంది. ఇది ఇన్సులిన్‌ను కూడా తగ్గించదు.రక్తంలో చక్కెర సమస్యలు ఉన్నవారు తేనెను తీసుకోకపోవడమే ఉత్తమం. 4. తేనె ఎక్కువగా తీసుకోవడం వల్ల మీలో హైపర్ టెన్షన్ సమస్య వస్తుంది.ఇది మీకు అలెర్జీ సమస్యలను కూడా కలిగిస్తుంది. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి.కానీ దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు కావచ్చు. 5. తేనె మీ దంతాలకు కూడా హానికరం. తేనె తాగేప్పుడు అది మన దంతాలలో అంటుకుంటుంది.దీనివల్ల ఆ ప్రాంతంలో పళ్ల చుట్టూ బ్యాక్టీరియా ఏర్పడుతుంది. ఈ బ్యాక్టీరియా దంతాలు, చిగుళ్ళకు హాని చేస్తుంది. క్రమంగా దంతాలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. అలాగే, ఎక్కువ వేడి నీటిలో తేనె ఎప్పుడు తాగకూడదు. గోరువెచ్చని నీటిలో కలుపుకోవాలే గానీ అలా అస్సలు తాగొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు

### బ్లడ్ క్యాన్సర్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయి..


## ఈ వ్యాధికి చికిత్స ఏమిటి?



గత దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ చాలా ముఖ్యం. ఎందుకంటే క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి శరీరంలోని ఏ భాగానైనా రావచ్చు. రక్తంలో క్యాన్సర్ వస్తే దానిని బ్లడ్ క్యాన్సర్ అంటారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ కేసులు వస్తుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. గత దశాబ్దంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు 20 శాతం పెరిగాయి. బ్లడ్ క్యాన్సర్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో రక్తంలో కణాలు వేగంగా పెరగడం, వయసు పెరగడం, ఈబీవీ వైరస్, బెంజీన్‌కు గురికావడం ప్రధానమైనవి. బ్లడ్ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్ వివిధ రకాల రక్త క్యాన్సర్. రక్త క్యాన్సర్ లక్షణాలు పదేపదే జ్వరం రావడం చల్లని అనుభూతి స్థిరమైన అలసట బలహీనతజి రాత్రి చెమటలు కడుపు నొప్పి తలనొప్పిజి శ్వాసకోస ఇబ్బంది లుకేమియా చికిత్స మారింగో ఆసియా హాస్పిటల్‌లోని హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డాక్టర్ మీట్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. దాని చికిత్స కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కూడా చేస్తారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 2,500 నుండి 3,000 బీఎంటీలు చేస్తున్నారు. వీటి సంఖ్య పెరిగింది. కానీ నేటికీ భారతదేశంలో కేవలం 10% జనాభాకు మాత్రమే రక్త సంబంధిత వ్యాధుల లక్షణాలు, చికిత్స గురించి తెలుసు. రక్త రుగ్మతలు క్యాన్సర్ ప్రాణాంతక రూపాలలో ఒకటి. ఇది జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా ఈ వ్యాధులను శాశ్వతంగా నయం చేయవచ్చని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. బీఎంటీ ఎలా జరుగుతుంది? బీఎంటీతో అనేక రకాల సమస్యలు నయమవుతాయి. ఇది రక్త క్యాన్సర్, తలసేమియా, కొన్ని స్వయం ప్రతిరక్షక రుగ్మతలను కూడా నయం చేస్తుంది. ఇది కాకుండా బీఎంటీ మెదడు కణితులకు కూడా ఉపయోగించబడుతుంది. బీఎంటీ అవసరమయ్యే రోగులలో 6 నెలల వయస్సు నుండి ప్రతి నెలా రక్తమార్పిడి చేయించుకునే వారు ఉంటారు. ఇది కాకుండా, రక్తహీనత రోగులు, అలసట, నిరంతర జ్వరం లేదా శరీరంపై రక్తస్రావం మచ్చలతో బాధపడుతున్న వ్యక్తులు కూడా బీఎంటీతో చికిత్స పొందవచ్చు.

## శరీరంలోని ఈ ప్రాంతాల్లో వాపు కనిపిస్తే కిడ్నీలు చెడిపోతున్నట్లేనట..! బీకేర్‌ఫుల్..

కిడ్నీల ఆరోగ్యంలో కాస్త తేడా వచ్చినా మొత్తం శరీరం పరిస్థితి మరింత దిగజారుతుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలోని అన్ని ప్రధాన అవయవాలు ప్రభావితమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మూత్రపిండాలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల కిడ్నీలు దెబ్బతింటున్నాయి. అయితే, మూత్రపిండాలు దెబ్బతినడం ప్రారంభించినప్పుడు, శరీరం అనేక రకాల సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. వాపు కూడా కిడ్నీ దెబ్బతినడానికి ఒక లక్షణం కావచ్చు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా, శరీరంలోని అనేక భాగాలలో వాపు ఏర్పడుతుంది. దీన్ని సరైన సమయంలో అర్థం చేసుకుంటే పెను ప్రమాదాన్ని నివారించవచ్చు. కిడ్నీ దెబ్బతినడం వల్ల శరీరంలో ఏయే భాగాలు (వాపు) ఉబ్బిపోతాయో తెలుసుకోండి.. ఈ ప్రాంతాల్లో వాపును విస్మరించకండి.. పాదాలలో వాపు: పాదాలు లేదా చీలమండలలో వాపు ఉంటే, అది కిడ్నీ దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు సరిగ్గా పని చేయనప్పుడు, కాళ్ళలో ద్రవం (నీరు) చేరడం ప్రారంభమవుతుంది. దాని కారణంగా అవి వాపు ప్రారంభమవుతుంది. కారణం లేకుండా పాదాల్లో వాపు వస్తే వెంటనే అప్రమత్తమై వైద్యుడిని సంప్రదించాలి. ముఖం మీద వాపు: మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల ముఖంలో కూడా వాపు ప్రారంభమవుతుంది. ఈ లక్షణాన్ని కూడా అస్సలూ విస్మరించకూడదు. అయితే, ముఖం మీద వాపుకు అనేక కారణాలు ఉండవచ్చు. అందువల్ల, నిజమైన కారణాన్ని తెలుసుకోవడానికి మీరు సరైన సమయంలో వైద్యుడిని సందర్శించాలి. చేతుల్లో వాపు: చేతుల్లో వాపు, వేళ్లలో నొప్పి తరచుగా ఉంటే.. జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ఇవి కూడా మూత్రపిండాల వైఫల్యానికి సంకేతాలు కావచ్చు. వేళ్లలో వాపు ఉంటే, వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులో వాపు: కిడ్నీలు సక్రమంగా పనిచేయక వాటిల్లో లోపం ఏర్పడినప్పుడు కడుపులో వాపు కూడా రావచ్చు. మీరు చాలా కాలంగా కడుపులో ఒక వైపు వాపు, నొప్పిని అనుభవిస్తున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోవాలి.. కళ్ళ మీద వాపు: కళ్లలో వాపు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ తరచూ కళ్ల చుట్టూ వాపు ఉంటే దానిని విస్మరించకూడదు. ఎందుకంటే కిడ్నీ ఫెయిల్యూర్ వల్ల కళ్ల కింద వాపు సమస్య రావచ్చు. దీనిని పెరియోర్బిటల్ ఎడెమా అని కూడా అంటారు. అటువంటి లక్షణాలు కనిపిస్తే, వైద్యుడిని సంప్రదించాలి.



## ఊరగాయ నూనెను ఎప్పుడైనా ఇలా ట్రై చేశారా..

### ప్రయోజనాలు చూస్తే షాక్ అవుతారు..



వేసవి కాలం వచ్చిందంటే చాలు మన ఇండల్లో పెద్దవారు ఎప్పుడేప్పుడు ఊరగాయ పెట్టాలా అని తెగ తొందరపడుతుంటారు. అటువంటి ఊరగాయ పెట్టడానికి కావలసిన పదార్థాలు సేకరించుకొని ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం దానికే కేటాయిస్తుంటారు. సరే ఊరాగయ తయ్యారు చేయడం పుర్తి అయింది అనుకుందాం. ఒక్కోసారి ఈ ఊరగాయలో నూనె ఎక్కువ అవుతూ ఉండటంతో కొంతమంది తిరిగి వాడిన నూనెను ఉపయోగించడం ఇష్టంలేకనో, తెలియకనో వ్యర్థపదార్థం అనుకోని దానిని పడేస్తుంటారు. అలా పడేసే నూనెవల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే షాక్ అవుతారు. సన్ బర్న్.. ఎక్కువగా బయట ఎండలో తిరిగేవారు, సన్ లైట్?లో పనిచేసేవారు ఎంత సన్?స్క్రీన్ లోషన్స్ వాడినా కూడా సన్ బర్న్ సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఒక కాటన్ బాల్ తీసుకుని అందులో ఈ ఊరగాయ నూనెను అద్ది సన్ బర్న్ అయిన చోట లేపనంగా పూస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇలా తరచూ చేయడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కీళ్ల నొప్పులు.. చాలా మంది వ్యాయమం చేసివచ్చిన తరువాత ఒక గ్లాసులో వెనిగర్?, తెనె, ఊరగాయ నూనె కలిపి సేవించడం వల్ల కండరాలలో నొప్పి, జాయింట్ పెయిన్స్, తిమ్మిరి సమస్యలకు ఇట్టే చెక్ పెట్టవచ్చు. గుండెల్లో మంట.. రోజు రాత్రి భోజనానికి ముందు ఒక స్పూన్ ఈ ఊరగాయ నూనెను తీసుకోవడం వల్ల గుండెల్లో మంటను, యాసిడ్ రిఫ్లెక్ట్?ను నిరోధించవచ్చు. బరువు తగ్గడం.. ఒక గ్లాస్‌లో ఊరగాయ నూనెతొ వెనిగర్?ను కలిపి మార్నింగ్ డ్రింక్?లా తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి బరువు తగ్గడంలో దోహదపడుతుంది. గొంతు నొప్పి.. మీరు గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలను అనుభవిస్తున్నప్పుడు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనెను తీసుకోవాడం ద్వారా రసంలోని ఆమ్లాలు కాఫ్ సిరప్?లాగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు.. డయాబెటిస్ ఉన్నవారు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె రాత్రి భోజనానికి ముందు తీసుకోవాడం ద్వారా మీ బ్లడ్ షుగర్ సరైన స్థాయిలో నియంత్రింపజేయవచ్చు. హ్యాంగోవర్.. మద్యం తగిన తరువాత హ్యాంగోవర్ నుంచి విముక్తి కోసం ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె సేవించాలి. ఇలా చేయడం వల్ల ఆ జ్యూస్‌లో ఉండే సోడియం పొటాషియం ఖనిజాలు చురుగ్గా పనిచేసి డీహైడ్రేట్ కు గురికాకుండా సహాయపడుతుంది.

## డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.

### తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!




కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది.ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి.శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది. హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.



# అనుష్క పెళ్లి పీటలు ఎక్కనుందా?

స్టార్ నటి అనుష్క పెళ్లి కుదిరిందా..త్వరలోనే శుభవార్త వెలువడుతుందా.. ఇప్పుడు ఇదే వార్త హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ మంచి పేరు సంపాదించింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది .బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలాకాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.



# హాలీవుడ్ నటుడు జాన్ అమోస్ కన్నుమూత

హాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు జాన్ అమోస్ (84) కన్నుమూశారు. ఈ విషయం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వృద్దాప్య సమస్యలతో అగష్టు 21న చనిపోగా సుమారు 50 రోజుల తర్వాత అక్టోబర్ 1న బయటి ప్రపంచానికి తెలియడం అశ్యర్యానికి గురి చేస్తోంది. ఆయనకు రెండుసార్లు వివాహాం చేసుకోగా ఇద్దరితోనూ డైవర్స్ అయ్యాయి. మొదటి భార్యతో ఇద్దరు సంతానం ఉన్నారు. 1939 డిసెంబర్27న జన్మించిన అమోస్ 1971లో సినిమా కెరీర్ ప్రారంభించి 2023వరకు వివిధ సినిమాలు, టీవీ సిరీస్‌లలో క్యారెక్టర్ పాత్రలలో నటిస్తూ ఉన్నారు. ముఖ్యంగా 1977లో వచ్చిన రూట్స్, గుడ టైమ్స్ అనే సిరీస్‌లతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయాడు. ఇప్పటివరకు సుమారు 50కి పైగా సినిమాల్లో నటించిన అమోస్ 100కు పైగా సీరియల్స్, సిరీస్‌లలో నటించాడు. చివరగా 2023లో వచ్చిన హాలీవుడ్ సినిమా ది లాస్ట్ పైఫిల్ మ్యాన్ సినిమాలో నటించిన అమోస్ 2022లో ది రైటోస్ జెమ్ స్టోన్స్ అనే సిరీస్‌లో నటించాడు. ఆయన అనేక సిరీస్‌లలో తండ్రి పాత్రలలో నటించడంతో అయనకు అమెరికా వ్యాప్తంగా టీవీ డాడ్ అనే ప్రత్యేక గుర్తింపు కూడా ఉంది. ప్రస్తుతం అమోస్ మరణ వార్త విన్న హాలీవుడ్ ప్రముఖులు ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ఆయనతో వారికున్న అనుభవాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.




# దసరాకు గేమ్ ఛేంజర్ టీజర్

## సంగీత దర్శకుడు థమన్ వెల్లడి

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు థమన్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే ఇప్పటికే విడుదల చేసిన.. జరగండి జరగండి, రా మచ్చా, మచ్చా సాంగ్‌లు ఆన్‌లైన్‌లో దూసుకుపోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయాన్ని అభిమానులు థమన్‌ను అడిగారు. దీనికి సమాధానంగా దసరా కానుకగా రాబోతుందంటూ ప్రకటించాడు. దీంతో అక్టోబర్ 12న ఈ సినిమా టీజర్ రాబోతున్నట్లు తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# మహీష టీజర్‌కు మంచి రెస్పాన్స్

ప్రవీణ్ కె.వి., యషిక, పృథ్వీరాజ్, వైష్ణవి, మౌనిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'మహీష'. ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్ పై దర్శకుడు ప్రవీణ్ కేవి రూపొందిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవల రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా.. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ – మహీష చిత్రాన్ని వివిధ జానర్స్ కలిపి ఆసక్తికరంగా తెరకెక్కించారు దర్శకుడు ప్రవీణ్. మహీష మూవీలో మంచి మ్యూజిక్ చేసే అవకాశం కలిగింది. పాటలకు రెస్పాన్స్ బాగుంది. అలాగే రీసెంట్ గా రిలీజ్ చేసిన మా మూవీ టీజర్ చాలా మందికి రీచ్ అయ్యింది. మంచి వ్యూస్ దక్కుతున్నాయి. సినిమా కూడా మీ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ.. మహీష సినిమాను మా టీమ్ అంతా ఎంతో కష్టపడి రూపొందించాం. సెన్సార్ యూఏ సర్టిఫికెట్ ఇచ్చింది. మంచి సినిమా చేశారంటూ సెన్సార్ వాళ్లు అభినందించారు. చిన్న సినిమాలు ఆడియెన్స్ కు రీచ్ అయ్యేలా చేయడం కష్టం. మీ మీడియా సపోర్ట్ ఉంటేనే అది సాధ్యం. రీసెంట్ గా రిలీజ్ చేసిన మా మూవీ టీజర్ కు దాదాపు రెండు లక్షల వ్యూస్ వచ్చాయి. ఇది పెద్ద నెంబర్ కాకపోవచ్చు కానీ మా మహీష సినిమా టీజర్ ప్రేక్షకులకు నచ్చిందని చెప్పేందుకు ఈ వ్యూస్ నిదర్శనం. మా సినిమాలో విలన్ గా చేసిన విజయ్ రాజ్ గారికి మంచి పేరొస్తుంది. మూవీ కంప్లీట్ చేసి రిలీజ్ కు రెడీగా ఉన్నాం. త్వరలోనే మూవీని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తాం. మహీష సినిమాలో మంచి మేసేజ్ తో పాటు ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది. ప్రేక్షకులు మా మహీష మూవీని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నామన్నారు.



# కమెడియన్ యోగిబాబు అంటే ఇష్టం: పవన్ కళ్యాణ్

ఒకవైపు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే అంగీకరించిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నారు పవన్ కల్యాణ్ . తాజాగా ఆయన ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోలీవుడ్‌లో తనకు నచ్చిన దర్శకుడు, కమెడియన్ గురించి మాట్లాడారు. ప్రస్తుతం దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. తన ఫేవరెట్స్ గురించి పవన్ మాట్లాడుతూ.. 'కమెడియన్ యోగిబాబు అంటే ఇష్టం. ఇటీవల ఆయన నటించిన ఓ సినిమా చూశాను. అందులో సర్వంచిగా యోగి నటన బాగుంది. బాగా నవ్వుకున్నాను. దర్శకుల విషయానికొస్తే.. నాకు మణిరత్నం సినిమాలంటే ఇష్టం. అలాగే లోకేశ్ కనగరాజ్ ఫిల్మ్ మేకింగ్ నచ్చింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'లియో', 'విక్రమ్' సినిమాలు చూశాను. బాగున్నాయి' అంటూ ప్రశంసించారు. దీంతో పవన్–లోకేశ్ కనగరాజ్‌ల కాంబినేషన్‌లో సినిమా వస్తే బాగుండని అభిమానులు అనుకుంటున్నారు. కానీ, పవన్ ప్రస్తుతానికి రాజకీయాల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. గతంలో అంగీకరించిన ప్రాజెక్టులను మాత్రమే పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం పవన్ మూడు సినిమాలు పూర్తి చేయాల్సి ఉంది. 'ఓజీ', 'ఉస్తాద్ భగత్‌సింగ్', 'హరిహరవీరమల్లు' సెట్స్‌పై ఉన్నాయి. పవన్‌కల్యాణ్ కెరీర్‌లోనే భారీ బ్జడెట్, పాన్ ఇండియా, చారిత్రక నేపథ్యం లాంటి విశేషాలతో 'హరిహరవీరమల్లు' రూపుదిద్దుకుంటోంది. ఇటీవలే దీని షూటింగ్ పునఃప్రారంభమైంది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా 'ఓజీ' తెరకెక్కుతోంది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్' రానుంది.



# విజయ్ దళపతి 69 టీంలోకి మరో భామ

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటిస్తోన్న తాజా చిత్రం దళపతి 69 హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ మూవీ లవర్స్, అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే విజయ్‌తో పూజా హెగ్డే రొమాన్స్ చేయబోతుందని తెలియజేస్తూ అప్‌డేట్ కూడా షేర్ చేశారు. మరోవైపు ఈ ప్రాజెక్టుకు సంబంధించి ముందుగా వచ్చిన వార్తలే నిజమయ్యాయి. ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కానీ ఈ చిత్రం 2025 అక్టోబర్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో..ఇక రాజకీయాలపై ఫోకస్ పెట్టబోతున్నాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రం దళపతి కెరీర్‌లో చివరిది కాబోతుంది. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ మూవీ కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని టాక్ జోరుగా నడుస్తోంది. ఈ చిత్రంలో మరోసారి విజయ్ పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com